News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :237 | ఖమ్మం | గురువారం, అక్టోబర్ 1, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రబీ పంటల కనీస మద్దతు ధరలు పెంపు

- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- మద్దతు ధర పెంచాక రూ.2,610కు చేరిన క్వింటా గోధుమలు
- దిల్లీలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు
- దిల్లీ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఏఐ సాయం తీసుకుంటామన్న అశ్వినీ వైష్ణవ్



## రష్యా సైన్యంలో చేరొద్దు.. అది చాలా ప్రమాదకరం!

- భారతీయులకు కేంద్రం తీవ్ర హెచ్చరిక
- డబ్బు ఆశతో ప్రమాదకర మార్గంలో వెళ్లొద్దని సూచన
- పౌరసత్వం వదులుకుని మరీ కొందరు సైన్యంలో చేరుతున్నారని ఆందోళన
- ఇప్పటివరకు 139 మందిని సురక్షితంగా వెనక్కి రప్పించినట్లు వెల్లడి
- మిగిలిన వారిని రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి






## ప్రపంచ శాంతిపైనా ఫోకస్!

- ట్రంప్- మోదీ ఫోన్ సంభాషణ
- వాణిజ్యం నుంచి రక్షణ వరకు కీలక అంశాలపై చర్చ
- ఫోన్‌లో మాట్లాడుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- ద్వైపాక్షిక సహకారం, వాణిజ్య అంశాలపై సమీక్ష
- అంతర్జాతీయ పరిణామాలు, ప్రపంచ శాంతి భద్రతలపైనా చర్చలు!



## నిరాశ మిగిల్చిన 'నైరుతి'

- కురవని వానలు, నిండని జలాశయాలు
- ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశించాయి
- రాష్ట్రంలో కేవలం 601.8 మి.మీ. మాత్రమే వర్షాలు కురిశాయి
- లోటు వర్షపాతం కారణంగా గోదావరి, కృష్ణా బేసిన్‌లలోని ప్రాజెక్టులు అరకొరగా నిండాయి.

హైదరాబాద్

రాష్ట్రంలో ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు నిరాశనే మిగిల్చాయి. ఈ ఏడాది ఆలస్యంగా జూన్? పదో తేదీ తర్వాత రాష్ట్రంలోకి ప్రవేశించాయి. కానీ ఎల్‌నినో ప్రభావంతో మేఘాలు తేలిపోయాయి. తెలంగాణలో సాధారణ వర్షపాతం 728.3 మి.మీ. కాగా కేవలం 601.8 మి.మీ. మాత్రమే కురిసింది. దీంతో సుమారు 17% లోటు వర్షపాతం నమోదైంది. కీలకమైన - మిగతా3లో

# సిరిసిల్ల గడిని నేలమట్టం చేద్దాం



- ఇదే మన ప్రతిజ్ఞ : రేవంత్ రెడ్డి
- సిరిసిల్లలో కేటీఆర్ గడ్డపై అడుగుపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హవా ప్రదర్శించారు
- భారీ ఎత్తున పాదయాత్రతో ర్యాలీగా వెళ్లి బహిరంగ సభలో గులాబీ నేతలపై విమర్శల బాణాలు కురిపించారు.
- మీ కుటుంబాలను ఆదుకోవడానికి అణాపైసా సాయం చేయలేదు
- ఒక్క రోజైనా కేసీఆర్ కుటుంబం మీ గురించి ఆలోచన చేసిందా?

హైదరాబాద్

ముఖ్యమంత్రి హోదాలో సిరిసిల్లలో రేవంత్ రెడ్డి పర్యటన ఉత్సాహంగా సాగింది. కేటీఆర్ అడ్డాలో తమ బలాన్ని నిరూపించేలా కీలక నేతలు, శ్రేణులు, నేతన్నలతో సీఎం మూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లక్ష్యంగా కొంతకాలంగా పదునైన ఆరోపణలు చేస్తూ వస్తున్న రేవంత్ రెడ్డి ఇవాళ తన విమర్శలు పదును మరింత పెంచారు. సిరిసిల్ల వాసులకు జరిగిన అన్యాయం, బీఆర్?ఎస్ పాలనతో జరిగిన నష్టాన్ని వివరిస్తూ జోరుగా విమర్శలు ఎక్కుపెట్టారు. బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, స్థానికులు, జిల్లా వాసులతో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసిన మొనగాడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని మనసులో మాట వెల్లడించారు. సిరిసిల్ల చేనేత కష్టాలు, కాళేశ్వరం ముంపు సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి ప్రసంగం సాగింది. 2009 నుంచి కేటీఆర్‌ను సిరిసిల్ల ప్రజలు గెలిపించారని, అయినా ఆయన నేతన్నల ఆత్మహత్యలను ఆయన ఎందుకు ఆపలేకపోయారని, గల్ఫ్‌కు వలసపోతున్న కార్మికులను ఎందుకు ఆపలేకపోయారని నిలదీశారు. మీ కుటుంబాలను ఆదుకోవడానికి అణాపైసా - మిగతా3లో



## ఎన్నికల సంఘం పనితీరుకు నిరసనగా 2న 'జైల్ భరో'

- అభిజిత్ దిప్కే పిలుపు
- జైల్ భరో ఆందోళన్ నిరసన కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొనాలని దీప్కే విజ్ఞప్తి
- అక్టోబర్ 4న ఠాక్రే సోదరుల భారీ మార్చ్

# ప్రజలకు ఎన్ని చట్టాలు చేసినా నిధులు ఇచ్చినా చేరవేయాల్సింది ఉద్యోగులే

- సమస్యల పరిష్కారానికి కేంద్రం వద్దకు ఎన్ని సార్లయినా వెళ్లాల్సిందే
- మూడు శాతం ఉద్యోగులు 97 శాతం ప్రజలకు సేవ చేయడం శ్రమతో కూడిన పని
- కరీంనగర్ సమీకృత కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు.
- ప్రభుత్వ ఉద్యోగులే సేవలందిస్తున్నారు
- ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినా, చెడు పేరు వచ్చినా ప్రభుత్వ ఉద్యోగుల వల్లే
- సమస్యల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం సరిగా పని చేయట్లేదంటారు



కరీంనగర్

పేదల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ కార్యాలయం ఉపయోగపడాలని, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఉద్యోగులే ప్రభుత్వ ప్రతినిధులని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సహాయం కోసం వచ్చిన వాళ్లను మన కుటుంబసభ్యుల్లా చూడాలని కోరారు. కరీంనగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. కరీంనగర్ సమీకృత కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. కరీంనగర్ కలెక్టరేట్ నూతన భవన - మిగతా3లో




## ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం

- దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు
- అక్టోబర్2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' యాత్ర
- సీఈసీ రాజీనామా చేయాలని నేతల డిమాండ్
- ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసిన ఇండీ కూటమి
- అక్టోబర్ 6న ఈసీ కార్యాలయం వరకు విపక్ష ఎంపీల ప్రదర్శన
- సర్ ప్రక్రియకు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసిన కూటమి

# నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

- ప్రధానాంశం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం సహా, పాలిటెక్నిక్‌లు, రాజీవ్ యువవికాసం, మెట్రో ప్రాజెక్టు అంశాలు చర్చకు రానున్నట్లు సమాచారం.
- తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మరింత జాప్యమయ్యే అవకాశాలు



హైదరాబాద్

తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం(అక్టోబర్ 1న) సాయంత్రం 3 గంటలకు రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరగనుంది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏల మంజూరుతో పాటు మరికొన్ని కీలక అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. ఉద్యోగులు, పెన్షనర్లకు మొదటి డీఏ 3.64 శాతం, రెండో డీఏ 2.74 శాతం మంజూరు చేసేందుకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేయనుంది. డిసెంబరు నెలలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నిర్వహణపై కేబినెట్ చర్చించనున్నట్టు తెలుస్తోంది. ఇందిరమ్మ కుటుంబ జీవితబీమా పథకం విధివిధానాలపై చర్చించే అవకాశం ఉంది. కుటుంబ - మిగతా3లో

# సిరిసిల్ల గడిని నేలమట్టం చేద్దాం

-మొదటిపేజీ తరువాయి

సాయం చేయలేదని, ఒక్క రోజైనా కేసీఆర్ కుటుంబం మీ గురించి ఆలోచన చేసిందా? ప్రజలను రేవంత్ అడిగారు. కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుని ఉద్యమానికి ఊపిరి పోసింది కరీంనగర్ జిల్లా కాదా? ప్రశ్నించారు. 2009లో కరీంనగర్‌ను వదిలి పాలమూరుకు ఎందుకు వలస వచ్చారని, కరీంనగర్ ప్రజలను కేసీఆర్ వంచించి, మోసగించారని నిలదీశారు. మానేరు వాగులో గోయ్యి తీసి పాతి పెడతామంటే కేసీఆర్ పాలమూరుకు పారిపోయి వచ్చారని, అక్కడ కేసీఆర్‌ను గెలిపిస్తే రాష్ట్రం వచ్చాక మమ్మల్ని వంచించారని తెలిపారు. మమ్మల్ని కృష్ణా నదిలో ముంచి గజ్వేల్‌కు పారిపోయి వచ్చారని, మా వలసలు, ఆత్మహత్యలు ఆగలేదని, మా జీవితాల్లో వెలుగు రాలేదని వెల్లడించారు. రాష్ట్రంలో సంపన్న కుటుంబంగా రూ.లక్ష కోట్ల ఆస్తులు సంపాదించారని, ఎన్ని బాత్రూమ్‌లు, చిప్పలు కడిగితే రూ.లక్ష కోట్ల ఆస్తులు వస్తాయని విరుచుకుపడ్డారు. "సిరిసిల్ల గడిల మీద గురిపెడదాం. ఫిరంగులమై పేలుదాం. సిరిసిల్ల గడిని నేలమట్టం చేద్దాం ఇదే మన ప్రతిజ్ఞ. రాబోయే ఎన్నికల్లో పద్మశాలి బిడ్డను మండలికి పంపాలి. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన మొనగాడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలి. గతంలో కవిత ఓడితే వెంటనే కేసీఆర్ మండలి సభ్యురాలిని చేశారు. నేను సీఎం అయితే తెలంగాణ కోసం పోరాడిన విజయశాంతిని మండలి సభ్యురాలిని చేశా. కుటుంబ పాలన కావాలా? అధికార దర్పం కావాలా? ఆలోచించాలి. నాటి జోడీ వైఎస్, డీఎస్ అయితే ఈనాటి జోడీ రేవంత్, మహేశ్. రాష్ట్రంలో రెండోసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తాం"

**రామయ్యకూ శఠగోపం పెట్టిన వ్యక్తి కేసీఆర్**

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారని, కేసీఆర్ బంధువులైన రవీందర్‌రావు, సంతోష్‌రావు మానేరు ఇసుక దొంగలని సీఎం విమర్శించారు. మానేరు ఇసుక కొల్లగొట్టి రవీందర్‌రావు, సంతోష్‌రావు, కేటీఆర్ వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అధికారులపై ఒత్తిడి తెచ్చి మానేరు బాధితుల్లో రవీందర్, సంతోష్, సౌమ్య పేర్లు పెట్టారని, ముంపు బాధితుల ప్యాకేజీ కోసం ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టారని, ముంపులో కొంప పోయిన సంతోష్‌రావు రూ.10 వేల కోట్లు ఎలా సంపాదించారని తెలిపారు. ఒకరు గోదావరి జలాలు, మరొకరు మానేరు ఇసుక కొల్లగొట్టారని, మరొకరు హైదరాబాద్‌లో ఆంధ్రా వాళ్లతో జతకట్టి వ్యాపారాల్లో వాటా తీసుకుంటారని అన్నారు. వేములవాడ శివయ్య, భద్రాద్రి రామయ్యకూ శఠగోపం పెట్టిన వ్యక్తి కేసీఆర్ ఒక్కరేనని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్లకు రూ.2,234 కోట్లు ఖర్చు చేశారని, రెండున్నరేళ్లలో సిరిసిల్ల జిల్లాకు రూ.1,731 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు.

**కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం**

కరీంనగర్ పర్యటన అనంతరం హెలికాప్టర్‌లో సిరిసిల్లకు చేరుకున్న ముఖ్యమంత్రి ముందుగా ప్రభుత్వ కళాశాల మైదానికి చేరుకున్నారు. అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని రాజ్యాంగ నిర్మాతకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి నేతన్న చౌక్ మీదుగా ర్యాలీగా సభాస్థలి పాదం కలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎలాంటి అలుపూ లేకుండా మూడుకిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ దారి పొడవునా ప్రజలకు అభివాదం చేశారు. సామాన్య కార్యకర్త నుంచి నాయకుల వరకు అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వడివడిగా అడుగులూ వేస్తూ కాంగ్రెస్ శ్రేణుల్లో ఎనలేని ఉత్సాహం నింపారు. మూడు కిలోమీటర్లు నడుస్తూ రగుడు బైపాస్ రంగినేని ట్రస్ట్ పక్కన ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలికి చేరుకున్నారు.

**అభివృద్ధి పనులకు శ్రీకారం**

బహిరంగ సభాస్థలి వద్దే రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పలు అభివృద్ధి పనులు, శంకుస్థాపనలకు శ్రీకారం చుట్టారు. సిరిసిల్లలో నూతనంగా మంజూరైన నేత బజారు, రూ.5 కోట్లతో పెద్దూరులో నిర్మించనున్న ఇందిరా మహిళా శక్తి భవన్, రూ.15 కోట్లతో రెండు =ఖా, 4 తహశీల్దార్ కార్యాలయాలకు శంకుస్థాపన, రూ.16 కోట్లతో కొనరావుపేట, సిరిసిల్లలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం, రూ.99 కోట్లతో వేములవాడ ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. 200 కోట్లతో సిరిసిల్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.10 కోట్లతో రుద్రంగిలో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణానికి శ్రీకారం చుట్టారు

# నిరాశ మిగిల్చిన 'నైరుతి'

-మొదటిపేజీ తరువాయి

జూన్, జులై నెలల్లో వానలు పూర్తిగా మొహం చాటేశాయి. తర్వాత ఆగస్టు, సెప్టెంబరులో కొంత ఫర్వాలేదు అనిపించినప్పటికీ వానకు, వానకు మధ్య అంతరాయం పెరగడంతో కురిసిన చినుకులు పంట అవసరాలకు మిగలకుండా పోయాయి. చెరువులపై ఆధారపడి చేస్తున్న సాగు భూములు పూర్తిగా నిలిచిపోయాయి. మరోవైపు రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులు నిండకపోవడంతో ఈ సంవత్సరం సాగునీటి విడుదల చేయలేదు.

**పంట సాగులో జాప్యం**

ఈ సంవత్సరం వానలు ఆలస్యం కావడం, వర్షాల మధ్య అంతరాల కారణంగా పంట సాగులో రైతులు భిన్నమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొన్నారు. తెలంగాణలోని అనేక జిల్లాల్లోని రైతులు నారు పోసి సుమారు నెలకు పైగా వేచి చూశారు. కొన్నిచోట్ల రెండు, మూడుసార్లు నార్లు పోసుకున్నారు. అనేక మందికి ఆశించిన ఫలితాలు రాలేదు. అయితే ఆరుతడి పంటలు సాగు చేసుకున్న రైతులు మాత్రం కొంతమేర ఒడ్డున పడ్డారు.

**రాష్ట్రంలో జలాశయాల పరిస్థితి ఇలా**

ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో గోదావరి, కృష్ణ బేసిన్లలోని ప్రాజెక్టులు అరకొరగా నిండాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని చెరువులు, జలాశయాల నిల్వ సామర్థ్యం 1059.3 టీఎంసీలు కాగా ప్రస్తుతం 532.91 టీఎంసీలు అంటే 49.46% మాత్రమే ఉన్నాయని స్పష్టమవుతోంది. మరోవైపు చెరువులు వట్టిపోయాయి. రాష్ట్రంలోని మొత్తం చెరువుల సామర్థ్యం 253.8 టీఎంసీలు కాగా నిల్వ సామర్థ్యానికి 94.3 టీఎంసీలు (37.16%) మాత్రమే నిల్వలున్నాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని 6,477 చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. 6,467 చెరువుల్లో 0% నుంచి 25% వరకు నీరుండగా, 4733 చెరువుల్లో కేవలం 25 నుంచి 50% మేర నీరుంది.

**వర్షం కురిసింది కేవలం 61 రోజులే**



వర్షాకాలంలో జూన్ నుంచి సెప్టెంబరు 29 వరకు 121 రోజుల్లో రాష్ట్రంలో సగటున వర్షం కురిసింది కేవలం 61 రోజులే. అయితే తెలంగాణలోని 33 జిల్లాలకు గాను 18 జిల్లాలలో తీవ్రమైన లోటు వర్షపాతం నమోదైంది. అతి తక్కువగా జోగులాంబ గద్వాల జిల్లాలో 22 రోజులు మాత్రమే వర్షాలు కురిశాయి. ఇక్కడ 40% లోటు నమోదైంది. రాష్ట్రంలోని 15 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది.

**327 మండలాల్లో డ్రైస్పెల్స్**

వానకు, వానకు మధ్య అంతరాన్ని డ్రైస్పెల్ అంటారు. కనిష్ఠంగా మూడు నుంచి నాలుగు వారాల పాటు వర్షపాతం నమోదు కాకపోతే ఒక డ్రైస్పెల్‌గా చెప్పవచ్చు. రాష్ట్రంలో అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలోని 16 మండలాలకు 16 డ్రైస్పెల్స్ నమోదయ్యాయి. పది ప్రాంతాల్లో ఒక్కో డ్రైస్పెల్? నమోదైంది. ఆరు మండలాల్లో రెండేసి నమోదయ్యాయి. ఈ తరహాలోనే ఖమ్మంలో 21 మండలాలకు 17 మండలాల్లో, ఆదిలాబాద్‌లో 21 మండలాలకు 16 , వనపర్తిలో 15 మండలాలకు 11, నారాయణపేటలో 13 మండలాలకు 10 మండలాల్లో డ్రైస్పెల్స్ నమోదయ్యాయి. అయితే అత్యధికంగా వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్?నగర్? జిల్లాల్లో ఒక్కొక్క మండలంలో నాలుగు చొప్పున డ్రైస్పెల్స్? నమోదయ్యాయి. నల్గొండలోని 3 మండలాల్లో, వికారాబాద్?, సూర్యాపేట జిల్లాలో రెండేసి మండలాల్లో అత్యధికంగా 3 చొప్పున డ్రైస్పెల్స్? నమోదయ్యాయి.

# అమెరికాకు నో చెబుతున్న న్యూ ట్రెండ్

**హైదరాబాద్ :** ఇంజినీరింగ్ పూర్తయిందంటే అమెరికాలో ఓా.. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం. ఇదే లక్ష్యంగా వేలాది మంది విద్యార్థులు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. అమెరికా వీసా నిబంధనల్లో మార్పులు, అక్కడి ఉద్యోగ మార్కెట్‌లో అనిశ్చితి, విదేశీ విద్యపై పెరుగుతున్న ఖర్చులు.. ఇవన్నీ విద్యార్థులను మరోసారి ఆలోచించేలా చేస్తున్నాయి.ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొంతకాలంగా కనిపిస్తున్న కొత్త ట్రెండ్ ఇదే. గతంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌ను ఒక ఆప్షన్‌గా మాత్రమే చూసిన విద్యార్థులు.. ఇప్పుడు దానినే మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది.అమెరికాలో ఓా కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి వెళ్లడం కంటే.. స్వదేశంలోనే ఉద్యోగం సంపాదించి రెండుమూడేళ్లు అనుభవం పొందితే ఎలా ఉంటుందనే ఆలోచన పెరుగుతోంది. ముఖ్యంగా కుటుంబంపై భారీ ఆర్థిక భారం పడకుండా ఉండటం, ఉద్యోగ భద్రత ఉండటం విద్యార్థులను క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వైపు మళ్లిస్తోంది.ఈ మార్పు విద్యార్థుల ఆలోచనల్లోనే కాదు.. ఇంజినీరింగ్ కాలేజీల్లోనూ కనిపిస్తోంది. గతంలో చివరి ఏడాదిలో ప్లేస్‌మెంట్ కోసం సిద్ధమయ్యే విద్యార్థులు.. ఇప్పుడు రెండో సంవత్సరం నుంచే కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై దృష్టి పెడుతున్నారు.క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు ముందుగానే రిజిస్టర్ చేసుకుంటున్నారు. విదేశీ విద్యకు వెళ్లే ముందు ఉద్యోగం దొరికితే.. ఆ తర్వాత పరిస్థితులను బట్టి తదుపరి నిర్ణయం తీసుకోవచ్చని భావిస్తున్నారు.విద్యార్థులు క్యాంపస్ ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నప్పటికీ.. రిక్రూట్‌మెంట్ మార్కెట్ మాత్రం అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. గత




మూడేళ్లలో అనేక కాలేజీల్లో క్యాంపస్‌కు వచ్చే కంపెనీల సంఖ్య తగ్గినట్లు విద్యాసంస్థలు చెబుతున్నాయి.ఒకప్పుడు కొన్ని కాలేజీలకు 50 నుంచి 80 వరకు కంపెనీలు వచ్చేవని, ప్రస్తుతం కొన్ని చోట్ల ఆ సంఖ్య 20 నుంచి 30కి పడిపోయిందని చెబుతున్నారు. దీంతో ఉద్యోగం కావాలనే డిమాండ్ పెరుగుతున్న సమయంలో.. ఉద్యోగ అవకాశాల సంఖ్య మాత్రం తగ్గడం విద్యార్థులకు మరో సవాలుగా మారుతోంది.క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మరో సమస్య కూడా విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని కంపెనీలు విద్యార్థులను ఎంపిక చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చినప్పటికీ.. వెంటనే ఉద్యోగంలోకి తీసుకోకుండా నెలల తరబడి జాయినింగ్‌ను వాయిదా వేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి.దీంతో ఉద్యోగం వచ్చిందనే సంతోషం ఉన్నా.. వాస్తవంగా ఎప్పుడు పని ప్రారంభిస్తామనే అనిశ్చితి విద్యార్థులను వెంటాడుతోంది. కొన్ని ప్రముఖ విద్యాసంస్థల్లోనూ ఇలాంటి ఆలస్యాలపై కంపెనీలకు సంబంధించి చర్యలు తీసుకున్న సందర్భాలు ఉండటం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.అయితే విద్యార్థులు పూర్తిగా అమెరికా కలను వదులుకున్నారని చెప్పలేం. విదేశాల్లో చదువుకోవాలనే ఆసక్తి ఇంకా ఉంది. కానీ 'ముందు ఉద్యోగం.. తర్వాత విదేశీ ప్రయాణం' అనే వ్యూహం మాత్రం బలపడుతోంది.ఇండియాలో రెండుమూడేళ్లు పనిచేసి అనుభవం సంపాదించిన తర్వాత అమెరికా లేదా ఇతర దేశాలకు వెళ్లాలని కొందరు విద్యార్థులు భావిస్తున్నారు. ప్రారంభంలో జీతం తక్కువగా ఉన్నా.. చేతిలో ఉద్యోగం, అనుభవం ఉండటం వల్ల భవిష్యత్ నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని వారు భావిస్తున్నారు.ఒకప్పుడు విదేశీ విద్య అంటే అధిక జీతం, అమెరికా ఉద్యోగం, సెటిల్‌మెంట్ అనే కల కనిపించేది. ఇప్పుడు విద్యార్థులు రిస్క్, ఖర్చు, వీసా, ఉద్యోగ భద్రత వంటి అంశాలను కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు.అందుకే అమెరికా వెళ్లడమే కెరీర్ విజయానికి ఏకైక మార్గం కాదనే భావన బలపడుతోంది. స్వదేశంలోనే మొదటి ఉద్యోగం సంపాదించి.. నైపుణ్యాలు పెంచుకుని.. అనుభవంతో తర్వాత విదేశీ అవకాశాలను పరిశీలించడం కొత్త కెరీర్ వ్యూహంగా మారుతున్నట్లు కనిపిస్తోంది.మొత్తంగా చూస్తే.. అమెరికా కలకు పూర్తిగా తెరపడకపోయినా, ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రాధాన్యతలు మాత్రం మారుతున్నాయి. విదేశీ విద్య కోసం భారీ రిస్క్ తీసుకోవడం కంటే.. ముందుగా క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా కెరీర్‌కు బలమైన పునాది వేసుకోవడానికే కొత్త తరం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.

## ప్రజలకు ఎన్ని చట్టాలు చేసినా నిధులు ఇచ్చినా చేరవేయాల్సింది ఉద్యోగులే

-మొదటిపేజీ తరువాయి

సముదాయం ప్రారంభంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ ఉద్యోగులే సేవలందిస్తున్నారు అందరి సహకారంతోనే సమస్యలు పరిష్కరిస్తూ ప్రభుత్వం ముందుకెళ్తోందనన్న సీఎం, ఇంకా సమస్యలున్నాయని ప్రజలకు సేవలందిస్తూనే సమస్యలు పరిష్కరించుకోవాలని ఉద్యోగులను ఆదేశించారు. 10.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగులే 4 కోట్ల ప్రజలకు సేవలందిస్తున్నారని, మూడు శాతం ఉద్యోగులు 97 శాతం ప్రజలకు సేవ చేయడం శ్రమతో కూడిన పని అని తెలిపారు. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినా, చెడు పేరు వచ్చినా ప్రభుత్వ ఉద్యోగుల వల్లేనని స్పష్టం చేశారు. సమస్యల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం సరిగా పని చేయట్లేదంటారని, ప్రజలకు ఎన్ని చట్టాలు చేసినా నిధులు ఇచ్చినా చేరవేయాల్సింది ఉద్యోగులేనని వెల్లడించారు.

"అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.840 కోట్ల కేంద్ర నిధులు సాధించుకున్నాం. కేంద్రం సహకరిస్తే అభినందించడానికి సీఎంగా నాకు శషభిషలు లేవు. ఎన్నికలు వచ్చినప్పుడే మాకు రాజకీయాలు అప్పుడే ప్రత్యర్థులం. మిగతా సమయాల్లో రాష్ట్రం, కేంద్రం సహకరించుకునే ధోరణి ఉండాలి. కేంద్రం, రాష్ట్ర సంబంధాల మెరుగుకు నిరంతరం ప్రయత్నం చేస్తాం. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించి ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు ఇవ్వాలి. వందల కోట్లతో ప్రాజెక్టులు నిర్మించినా కేంద్రం అనుమతులు ఇవ్వకపోతే నిష్ఫలం. సమస్యల పరిష్కారానికి కేంద్రం వద్దకు ఎన్ని సార్లయినా వెళ్లాల్సిందే. ఆరు నెలల్లో 170 ఎకరాల కంటోన్మెంట్ రోడ్‌లో కేంద్రం అనుమతి ఇచ్చింది. బేగంపేట రన్‌వే కింద నుంచి టన్నెల్ ద్వారా రోడ్డు మంజూరు చేశారు. ఏడాదిలోపు ఎలివేటెడ్ కారిడార్ అందుబాటులోకి వస్తుంది" రేవంత్ రెడ్డి పర్యటనలో కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు, పొంగులేటి, తుమ్మల, అడ్లూరి లక్ష్మణ్?, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్?లు హాజరయ్యారు.

## నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

-మొదటిపేజీ తరువాయి

యజమాని మరణిస్తే ఐదు లక్షల రూపాయల బీమా ఇచ్చే ఈ పథకాన్ని వచ్చే నెల 19న ఇందిరాగాంధీ జయంతి రోజున ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది.

**ఈ అంశాలపై చర్చ జరిగే అవకాశం**

పాలిటెక్నిక్‌లను స్కిల్ యూనివర్సిటీలో విలీనానికి సంబంధించి కేశవరావు కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రిమండలిలో చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. నిషేధిత భూముల జాబితా నుంచి ఊరట కలిగించే అంశాలు, నూతన చేయూత పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం, హైదరాబాద్ మెట్రో, మూసీ ప్రాజెక్టు, ఆర్‌ఆర్‌ఆర్, ఇందిరమ్మ చీరల పంపిణీపై కూడా చర్చ జరిగే అవకాశముంది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, అంచనాల సవరణపై కేబినెట్ సమాలోచనలు చేయనున్నట్లు తెలుస్తోంది.

**కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మరింత జాప్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖాళీగా ఉన్న 3 మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు కొన్ని మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఈ ఏడాది చివరి వరకు విస్తరణ ఉండే అవకాశం లేదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఎన్నిక దాకా కూడా వెళ్లవచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం. జరగబోయే కేబినెట్ విస్తరణ, మార్పులు, చేర్పులతో ఎన్నికల టీంగా ఉండాలనే అభిప్రాయంతో కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్?లో మొదటి నుంచి రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ఖాళీల సంఖ్య మూడుకు పెరిగింది.

## సిరిసిల్లలో రేవంత్ రెడ్డి సభ..
## జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ అరెస్టు మొదలయ్యాయి. జిల్లాలో బుధవారం సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన, బహిరంగ సభ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు అన్ని మండలాలు, గ్రామాల్లోని ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ యూత్ , మాజీ సర్పంచ్‌లను సైతం తెల్లవారుజామునే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ నేతలు, సర్పంచులు వినూత్న నిరసన తెలిపారు. పోలీస్ స్టేషన్లోనే పండ్లు తోముకుంటూ సీఎం రేవంత్ రెడ్డి తీరుకు, అక్రమ అరెస్టు నిరసన గా ఆందోళన చేశారు. 6 గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తూ సిరిసిల్లలో కేటీఆర్ పై కక్షతో సభ పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో వస్తున్న రేవంత్ రెడ్డి,ఇచ్చిన హామీలు సిరిసిల్ల సభలో అమలు చేస్తున్నట్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల జిల్లాలోని సమస్యలను, సిరిసిల్ల అభివృద్ధికి మూడేళ్లలో ఏం చేశారని ప్రశ్నించారు. 8000 ఎకరాలు కబ్జాకు గురయ్యాయని, 2400 ఎకరాల భూమిని రికవరీ చేశామని అసెంబ్లీలో చెప్పిన రేవంత్ రెడ్డి సిరిసిల్ల సభలో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో కేటీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బుద్ధి తెచ్చుకొని కనీసం మీ కొడంగల్ లోనైనా అభివృద్ధి చేసుకోవాలని హితువు పలికారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ట్రంప్ కొత్త పేరు..

**ఏఐకి బదులు 'సూపర్ ఇంటెలిజెన్స్' పదాన్ని వాడనున్న అమెరికా**

**ఈ పదాన్నే అధికారికంగా ఉపయోగించాలని ట్రంప్ ఆదేశాలు**

**వైట్‌హౌస్‌లో టెక్ దిగ్గజాలతో సమావేశంలో కీలక ప్రకటన**

ఇంటర్నెట్ ఆవిష్కరణ కన్నా ఇది పెద్ద విప్లవమని వ్యాఖ్యఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం అధికారికంగా వినియోగించే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) అనే పదం స్థానంలో ఇకపై 'సూపర్ ఇంటెలిజెన్స్' (ఎస్ఐ) అనే పదాన్ని వాడనున్నట్లు ఆయన ప్రకటించారు. వైట్‌హౌస్‌లో ఎలాన్ మస్క్, సుందర్ పిచాయ్, జెన్సన్ హువాంగ్ వంటి టెక్ దిగ్గజాలతో నిర్వహించిన విందు సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'ఆర్టిఫిషియల్' అనే పదం ఈ సాంకేతికత యొక్క అసలు సామర్థ్యాన్ని తక్కువ చేసి చూపుతోందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ అధికారిక ఉత్తరప్రత్యుత్తరాలు మరియు ప్రకటనల్లో 'సూపర్ ఇంటెలిజెన్స్' అనే పదాన్ని వినియోగించాలని ఆయన ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ సాంకేతికత ప్రపంచంపై, ముఖ్యంగా అమెరికాపై పెను ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు."ఇది ఇంటర్నెట్ ఆవిష్కరణ కంటే గొప్పది. ఇంతటి విప్లవాత్మక సాంకేతికతను మనం గతంలో ఎప్పుడూ చూడలేదు. టెక్నాలజీ రంగంలో అమెరికా అద్భుతమైన పురోగతి సాధిస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. మానవాళి సంక్షేమానికి ఈ టెక్నాలజీని ఉపయోగించాలని ఆశిస్తున్నామని, ఒకవేళ ఇది అదుపుతప్పితే ప్రభుత్వం కచ్చితంగా జోక్యం చేసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే, సాంకేతికంగా మానవ మేధస్సును అన్ని రంగాల్లో మించిపోయే సామర్థ్యమున్న 'సూపర్ ఇంటెలిజెన్స్' ఇంకా అందుబాటులోకి రాలేదని, ప్రస్తుతం ఉన్నది కేవలం ఏఐ మాత్రమేనని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సూర్యాపేట జిల్లాలో బస్సు బోల్తా

సూర్యాపేట-ఖమ్మం హైవేపై మోతె మండలం హుస్సేనాబాద్ వద్ద ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఈ బస్సులో 38 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

**కరీంనగర్ :** జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. జిల్లాలోని శంకరపట్నం మండలం అంబాలపూర్ క్రాస్ వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చనిపోయారు.

## తైక్వాండో కరాటే విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ..



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తైక్వాండో కరాటే జోగులాంబ గద్వాల జిల్లా నుండి సెలెక్ట్ అయిన విద్యార్థులను రేపు నుండి మధ్యప్రదేశ్ ఇండోర్లు జరిగే తైక్వాండో నేషనల్ టోర్నమెంట్ కు ఎంపికైన సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తైక్వాండో కరాటే విద్యార్థులను అభినందించి ఆల్ ది బెస్ట్ తెలపడం జరిగింది. టోర్నమెంట్లో మంచి ప్రదర్శన నుంచి తెలంగాణ రాష్ట్రానికి గద్వాల నియోజకవర్గానికి, మీ తల్లిదండ్రులకు, మీ మాస్టర్ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ టైక్వాండో సెక్రెటరీ మాస్టర్ కే శ్రీహరి, టీం మేనేజర్ గా టీం కోచ్ హరి కుమార్, శ్రీను, రిటైర్డ్ పి ఈ టి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భౌతికకాయానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో ఎం.ఎడ్మిన్ నిన్న హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు.... విషయం తెలుసుకొని లినేడు వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు....

వీరి వెంట,సర్పంచు సాకి డేవిడ్,ఉప సర్పంచు బాసు గోపాల్,లోకేష్,భీమన్న, బాసు బొజ్జయ్య నాయుడు,ఏసన్న,రాజు,తిమ్మప్ప, జోసెఫ్, నరసింహులు, మోహన్,మరియు నాయకులు తదితరులు ఉన్నారు....

## 2లక్షల 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన గద్వాల ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ 33 వ వార్డ్ చెందిన సవారన్న నా/శీ శ్రీ రాములు కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్షల 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ తుమ్మల నరసింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 4లక్షల రూపాయలు నాూజ లెటర్ ను అందజేసిన గద్వాల ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండలం పరిధిలోని ఇందువాసి గ్రామానికి చెందిన మల్లమ్మ ఔ/శీ సోమన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 4లక్షల రూపాయలు ఎల్ వో సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ తుమ్మల నరసింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఆహార భద్రత చట్టం ప్రయోజనాలు అందాలి

సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్

క్షేత్రస్థాయిలో పథకాల అమలును పరిశీలించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

ఆహార భద్రత చట్టం--2013 అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా గుడిహత్నూర్, సీతాగొంది, పొన్నారి, కోడథ్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

గుడిహత్నూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం, జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన చైర్మన్ చిన్నారులు, విద్యార్థులకు అందుతున్న పౌష్టికాహారం, ఇతర సేవలపై వివరాలు తెలుసుకున్నారు. సీతాగొంది అంగన్‌వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు అందుతున్న పౌష్టికాహారం, కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు.

పొన్నారి, కోడథ్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలను తనిఖీ చేసి సరుకుల నిల్వలు, పంపిణీ విధానం, లబ్ధిదారులకు అందుతున్న సేవలను పరిశీలించారు. స్థానిక సర్పంచ్‌లు, ప్రజలతో మాట్లాడి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఆహార భద్రత చట్టం--2013 ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆహార భద్రత పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా చూడటమే కమిషన్ ప్రధాన లక్ష్యమని



తెలిపారు. రేషన్ సరుకులు, అంగన్‌వాడీ పౌష్టికాహారం, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఆహార భద్రత పథకాల అమలులో ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు లేదా లోపాలు ఉంటే ఫుడ్ కమిషన్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. బుధవారం ఉదయం నిర్వహించే సమీక్ష సమావేశానికి ప్రజలు నేరుగా హాజరై తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు.

పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిని ఫుడ్ కమిషన్ చైర్మన్ సందర్శించారు. ముఖ్యంగా చిన్నారుల వార్డును పరిశీలించి అక్కడ అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను సూచించారు.

ఈ పర్యటనలో డీఎస్‌ఓ నందిని, డీఎం సుధారాణి, డీఆర్‌డీఓ పీడీ రవీందర్ రాథోడ్, డీఈఓ మాధవి, డీడబ్ల్యూఓ మిల్కాతో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుకుంటలో ఎయిర్‌ఫీల్డ్‌కు భూసేకరణ

**878.13 గుంటల భూమికి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ:**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్

ఆదిలాబాద్ (గ్రామీణ) మండలం అనుకుంట గ్రామంలో ప్రజాప్రయోజనాల కోసం ఉమ్మడి వినియోగ విమానాశ్రయం, ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధికి 878.13 గుంటల భూమి సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.భూసేకరణకు సంబంధించి అనుకుంట గ్రామంలో త్వరలో గ్రామసభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామసభకు వారం రోజుల ముందుగానే నోటీసు జారీ చేస్తామని తెలిపారు. ప్రాథమిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న భూయజమానులు తమ పేర్లు, భూమి విస్తీర్ణం తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నా, అభ్యంతరాలు ఉన్నా జిల్లా కలెక్టర్ లేదా భూసేకరణ అధికారికి రాతపూర్వకంగా సమర్పించవచ్చని సూచించారు.

ఎయిర్‌ఫీల్డ్ ప్రాజెక్టు కోసం గతంలో టాక్లి, కచ్కంటి, ఆర్లి--బి, నిషాన్‌ఘాట్ గ్రామాల్లో భూసేకరణకు నోటిఫికేషన్లు జారీ



చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం 2,009.32 ఎకరాల భూమి సేకరణలో భాగంగా అనుకుంటా గ్రామంలోని 878.13 గుంటల భూమికి తాజాగా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసినట్లు వివరించారు.భూసేకరణ ప్రక్రియను డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



- ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం.
- అక్టోబర్ నెల 1 నుంచి 31 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి
- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు.
- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ.

సికె.న్యూస్.ఆదిలాబాద్ శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి అక్టోబర్ ఒకటి నుండి 31 వ తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ - 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. అదేవిధంగా రానన్న దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## నార్నూర్ మార్కెట్ యార్డులో బ్యాటరీల చోరీ కేసు ఛేదించిన పోలీసులు

- 9 బ్యాటరీలను చోరీ చేసిన ముగ్గురు నిందితుల అరెస్ట్.
- చోరీకి గురైన రూ 85,500 విలువచేసే, 9 బ్యాటరీలు స్వాధీనం.
- నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు.
- నార్నూర్ సీఐ అంజమ్మ



సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :నార్నూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వాహనాల నుంచి మరియు సమీప వాహనాల నుండి బ్యాటరీలను చోరీ చేసిన ముగ్గురు నిందితులను నార్నూర్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి చోరీకి గురైన 9 బ్యాటరీలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నార్నూర్ సీఐ అంజమ్మ తెలిపారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించడం జరిగిందని అన్నారు.

నిందితులు

ఞా1) మెస్రం నితిన్ (22) నా/శీ భీంరావు,

ఞా2) కొట్నక్ చిత్రు ఏ సీతారాం (24) నా/శీ మాణిక్ రావు,

ఞా3) సలాం గజపత్ రావు ఏ గజ్జు (23) నా/శీ జంగు,

ముగ్గురూ నార్నూర్ మండలం గుండాల గొండగూడ గ్రామానికి చెందినవారు.

ఈ నెల 24వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 25వ తేదీ ఉదయం 7 గంటల మధ్య నార్నూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పార్క్ చేసిన వాహనాల నుండి వాటి సమీప వాహనాల నుండి 9 బ్యాటరీలను చోరీ చేశారు. వీటి విలువ సుమారు రూ.85,500/-. బాధితుల ఫిర్యాదు మేరకు నార్నూర్ పోలీసులు క్రైం నం.117/2026, సెక్షన్ 305(ఎ) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి, వారి నుంచి చోరీకి గురైన 9 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో ఎస్సై శ్రీ సాయి మరియు పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో కొనసాగిందని తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, కోర్టు రిమాండ్‌కు తరలించడం జరిగిందని అన్నారు.

# మెట్ట వరి సాగులో సమగ్ర సస్యరక్షణపై రైతులకు అవగాహన

**-నీటి వృథాను తగ్గించి అధిక దిగుబడులు సాధించాలి: మధిర సహాయ వ్యవసాయ సంచాలకురాలు వాణిశ్రీ**

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తిమ్మినేనిపాలెం, సెప్టెంబర్ 30:చింతకాని మండలం తిమ్మినేనిపాలెం గ్రామంలోని మెట్ట వరి పొలంలో ఆత్మ సౌజన్యంతో పొలం బడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర సహాయ వ్యవసాయ

సంచాలకురాలు ఐ. వాణిశ్రీ హాజరై రైతులకు మెట్ట వరి సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాణిశ్రీ మాట్లాడుతూ మెట్ట వరిలో చీడపీడల నివారణకు రసాయనిక పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని సూచించారు. బిందు సేద్యం ద్వారా తడి, పొడి పద్ధతిలో వరి సాగు చేయడం వల్ల నీటి వృథాను తగ్గించడంతో పాటు దిగుబడులను పెంచుకోవచ్చని తెలిపారు. ఈ విధానంతో సుమారు 40 శాతం వరకు నీటిని ఆదా చేయవచ్చని వివరించారు. అనంతరం రైతులకు సమగ్ర సస్యరక్షణ పరికరాలను పంపిణీ చేశారు.మధిర వ్యవసాయ శిక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్ మాట్లాడుతూ వాతావరణ మార్పులకు అనుగుణంగా వరి సాగు పద్ధతులను అవలంబించాలని, విత్తన శుద్ధి, సరైన మోతాదులో ఎరువుల వినియోగంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

వ్యవసాయ శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కర్ మాట్లాడుతూ వరి నాటిన 20 నుంచి 25 రోజుల తర్వాత కలుపు నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆకుముడత, కాండం తొలుచు పురుగు వంటి చీడపీడలను తొలిదశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వేప నూనె, ట్రైకోకార్డులను వినియోగించే విధానాన్ని రైతులకు వివరించారు.

అబ్బూరి శరత్‌బాబు, చింతకాని మండల వ్యవసాయ అధికారి పి. సతీష్ మాట్లాడుతూ పొలం బడిలో సూచించిన సాగు పద్ధతులను పాటించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పంటలో ఎలాంటి



సమస్య ఎదురైనా సమీప వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని తగిన సలహాలు, సూచనలు అందించారు. గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పొలం బడి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# పర్యాటక అభివృద్ధికి ఆదిలాబాద్‌కు పురస్కారం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా నాయకత్వంలో పర్యాటక రంగ అభివృద్ధికి విస్తృత చర్యలు



**సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్:** జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పర్యాటక రంగ ప్రోత్సాహం, పర్యాటకులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు చేపడుతున్న కార్యక్రమాలకు గుర్తింపుగా ఆదిలాబాద్ జిల్లాకు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ ఈ పురస్కారాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా నాయకత్వం, మార్గదర్శకత్వంలో జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపడుతున్న చర్యలకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు వాటిని పర్యాటకులకు మరింత చేరువ చేయడం, మౌలిక సదుపాయాలు, పర్యాటకుల సౌకర్యాలను మెరుగుపరచడం, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను జిల్లా యంత్రాంగం చేపడుతోంది. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు కొనసాగిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి రవికుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచనలు, పర్యవేక్షణతో పర్యాటక రంగ అభివృద్ధికి సమన్వయంతో కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పురస్కారం జిల్లా పర్యాటక శాఖతో పాటు జిల్లా యంత్రాంగం సమష్టి కృషికి లభించిన గుర్తింపుగా ఆయన తెలిపారు. పురస్కారం లభించిన సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి రవికుమార్ మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలిసి అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైన ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర విద్యార్థులు



**సెప్టెంబర్ (30) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి:** సిద్దిపేట జిల్లా చేర్యాలలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడల్లో నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ గురుకుల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్–17 విభాగంలో ఇద్దరు గణేష్, వంశి , అండర్ – 14 విభాగంలో ఇద్దరు విద్యార్థులు అర్షద్, కుమార్ ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వీరు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్టు సిద్దిపేట జిల్లా ఎస్‌జీఎఫ్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ మరియు మండల విద్యాధికారి తెలిపారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పి.డి మరియు పి.ఇ.టి లు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, హ్యాండ్ బాల్ క్రీడా అభిమానులు పాల్గొన్నారు

## మంత్రి కెప్టెన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బచ్చలకూరి కృష్ణ ప్రసాద్



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యదర్శి బచ్చులకూరి కృష్ణప్రసాద్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

హుజుర్ నగర్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో, గరిడేపల్లి మండలంలోని కల్మలచేరువు గ్రామానికి చెందిన అమరవరపు మేరమ్మ భర్త లింగయ్య కి రూ.32,500 లను,ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కును సూర్యపేట జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యదర్శి బచ్చలకూరి కృష్ణ ప్రసాద్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పున్నా నాగరాజు,కల్మలచేరువు గ్రామ కాంగ్రేస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అమరవరపు గిరి,గ్రామ కాంగ్రేస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అమరవరపు శ్రీను లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఎన్నికల సంఘం ను రద్దు చేయాలి ... ఎల్ హెచ్ పి ఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్..




లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ధరావత్ బిక్షం నాయక్

**సూర్యాపేట జిల్లా సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** భారతదేశ ప్రజలను ,భారతదేశాన్ని ఆర్థికంగా, సామూహికంగా, నైతికంగా,పూర్తిగా బిజెపి ప్రభుత్వం జాతీయ విలువలను అదోస్థాయిలో నెట్టేసి ప్రజలను దోచుకుంటూ ..దేశ సంపదను కేవలం అదాని, అంబానీలకే ప్రజా సంపదను దోచిపెడుతూ..దోచుకుంటున్నా బిజెపి ఉనరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తగిన బుద్ధి శాస్త్రి జరగాలంటే భారత ఎన్నికల సంఘం ను రద్దుచేసి, జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుంచి డిస్మిస్ చేయాలి అని లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది అలాగే 2023 భారత ఎన్నికల చట్టాన్ని రద్దుచేసి భారత ప్రజలకు అందుబాటులో ఉండే పారదర్శకంగా ఉండే నూతన భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేసి భారత ప్రధానమంత్రి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ అలాగే భారత ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధ్యక్షులు ఉన్న భారతీయ ఎన్నికల సంఘం ను ఏర్పాటు చేస్తేనే భారత ప్రజలకు న్యాయం జరుగుతుంది అని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది .లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బిక్షం నాయక్ ధరవత్ ఒక ప్రకటనలతెలిపారు.

## రేపల్లె గ్రామంలో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

**అధికారులు, గ్రామస్తులతో కలసి సహపక్తి భోజనం**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

అంటరానితనం పాటించడం లేదా ప్రోత్సహించడం నేరం...
ఉన్నత చదువులు చదివితే ఆలోచన విధానాల్లో మార్పు...
జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి.కురుమన్న

ఈ రోజు జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం రేపల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఎస్సై శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ అజిత్ కుమార్, సోషల్ వెల్ఫేర్ వార్డెన్లు అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ..

గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశానుసారం రేపల్లె గ్రామంలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. గ్రామస్తులందరూ మతాలకతీతంగా కలిసిమెలిసి ఉండాలని, రెండు గ్లాసుల విధానం లేకుండా చూసుకోవాలని కోరారు. అలాగే దేవాలయంలోకి అడ్డుకునే ప్రయత్నం చేయకుండా అందరికీ సమాన హక్కు ఉండే విధంగా చూడాలని, ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని, దళితుల పట్ల వివక్ష చూపరాదని, ఎవరైనా ఆ విధంగా ప్రవర్తిస్తే మండల స్థాయి అధికారులు దృష్టికి తీసుకురావాలని తగిన చర్యలు అధికారులు తీసుకుంటారని తెలిపారు.

అంతేకాకుండా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించాడు. కాబట్టే మనం ఇంత స్వేచ్ఛగా ఉన్నామని, కుల, మత వర్ణ,వర్గ విభేదాలు లేకుండా గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం అలవర్చుకోవాలని ఆయన కోరారు. గ్రామంలో శాంతియుత వాతావరణం ఏర్పాటు చేసే విధంగా ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, సామాజిక సేవ సంఘాలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మొన్న జరిగిన సంఘటన దురదృష్టకరమని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు మరియు రెవెన్యూ అధికారులు నియోజకవర్గంలో గట్టి చర్యలు చేపట్టాలన్నారు.

ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ...

గ్రామస్తులంతా చట్టానికి లోబడి జీవించాలని సూచించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. మీకు అన్యాయం జరిగినా, వివక్షత పాటించినా ఎవరైనా సరే నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

డిప్యూటీ తహసీల్దార్ అజిత్ కుమార్ మాట్లాడుతూ...

అంటరానితనం రెండు గ్లాసుల పద్ధతి వంటి కుల వివక్షత పాటించడం నేరమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా తో పాటు విద్యాపరంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షంచారు.

అనంతరం మతాలు, కులాలకతీతంగా గ్రామస్తులతో అందరితో కలిపి సహపంక్తి భోజనం చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, వార్డెన్లు సుజాత, పద్మ, శ్రీనివాసులు, రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి, జిపిఓ, వార్డు సభ్యులు, అంగన్వాడి కార్యకర్త, ఆశ కార్యకర్త,మాజీ సర్పంచులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు




## గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా ల్యాప్టాప్ అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

కేటీఆర్ గారు ప్రారంభించిన గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా విద్యార్థులకు భరోసా



**సికె.న్యూస్. నేరడిగొండ:** నిర్మల్ జిల్లా తాంద్ర గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన యువతి రాథోడ్ గోవింద్ రావ్ లలిత గారి కుమార్తె రాథోడ్ ప్రియాంక ××ు ఇండోర్ లో సీటు సాధించి విద్య కొరకు అవసరమైన ల్యాప్టాప్ కొరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను ఆశ్రయించారు.స్పందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ప్రారంభించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ యువతి రాథోడ్ ప్రియాంక కి ల్యాప్టాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... కేటీఆర్ గారు ప్రారంభించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం అనేకమంది పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో బోథ్‌లో యువత ఆశయాలకు అనుగుణంగా నూతన అధ్యయనానికి శ్రీకారం



**సికె.న్యూస్.బోథ్:** రూ.4 కోట్లతో ాూజ సెంటర్ నిర్మాణం -- భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బోథ్‌లో చదువుకునే ప్రతి యువకుడికి మెరుగైన వసతులు, శిక్షణ అందించాలన్నదే నా సంకల్పం.ఈరోజు వేసిన ఈ పునాది కేవలం ఒక భవనానికి కాదు.. బోథ్ యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది.బోథ్ మండలంలోని పోచ్చర శివారులో యువతకు విద్య, ఉపాధి అవకాశాలకు మరింత దోహదపడేలా రూ.4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ాూజ సెంటర్‌కు బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ భూమిపూజ చేశారు.యువత భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యమైన శిక్షణ, అధ్యయన వాతావరణం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ాూజ సెంటర్ ఏర్పాటుకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక చొరవ చూపారు. గతంలోనే ఈ కేంద్రం అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ాూజ సెంటర్ మంజూరయ్యేలా పట్టుబట్టి కృషి చేశారని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, బోథ్ నియోజకవర్గ యువతకు మెరుగైన విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. యువత తమ ప్రతిభను మరింతగా అభివృద్ధి చేసుకునేందుకు ాూజ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ాూజ సెంటర్ నిర్మాణం పూర్తయిన తర్వాత బోథ్ ప్రాంత యువతకు నూతన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, భవిష్యత్ తరాలకు ఇది ఉపయోగకరమైన కేంద్రంగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. వీటితో పాటు ఇచ్చొడలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల, నవోదయ పాఠశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజు రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టల్ సదానంద్ పత్తి రకంపై క్షేత్ర ప్రదర్శన

పూత, కాయల ఏర్పాటును పరిశీలించిన పరిసర గ్రామాల రైతులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి..** పొద్దుటూరు, సెప్టెంబర్ 30: తుటికుంట్ల గ్రామానికి చెందిన రైతు తన్నీరు శ్రీనివాసరావు పొలంలో క్రిస్టల్ కంపెనీకి చెందిన 'క్రిస్టల్ సదానంద్' పత్తి విత్తన రకం సాగు చేసిన పంటపై బుధవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. పత్తి పంటలో పూత, కాయల ఏర్పాటుతో పాటు పంట దిగుబడి తీరును రైతులకు వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం క్రిస్టల్ కంపెనీ టిబీఎం సచిన్ సింగ్ రైతు తన్నీరు శ్రీనివాసరావును శాలువాతో సత్కరించి, గిఫ్ట్‌ను అందజేశారు. పత్తి పంట ఎదుగుదల, పూత, కాయల ఏర్పాటును పరిశీలించి, పంట సాగు విధానాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో క్రిస్టల్ కంపెనీ ఫీల్డ్ సిబ్బంది వడ్డెబోయిన కృష్ణ, కరణం తిరుమలరావు, డీలర్ సాహితి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ప్రతినిధి పాపినేని రమేష్ పాల్గొన్నారు. పరిసర గ్రామాలకు చెందిన రైతు సోదరులు అధిక సంఖ్యలో హాజరై క్షేత్ర ప్రదర్శనను వీక్షించారు.

# మందడి లలితమ్మ అంత్యక్రియల్లో పాల్గొన

- మండల మాజీ జడ్పీటిసి కేశిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి
- మండల మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి



**సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :**చిన్నంబావి మండల కేంద్రంలోని గడ్డ బస్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి చిదంబరెడ్డి మాతృమూర్తి మందడి లలితమ్మ అనారోగ్యంతో మంగళవారం చనిపోవడం జరిగింది. బుధవారం రోజు మందడి లలితమ్మ అంత్యక్రియలు బుధవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు చిన్నంబావి మండల మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ హాజరై మందడి లలితమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చిదంబరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, మందడి లలితమ్మ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ, బిఎస్పి పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిన్నంబావి మండల వివిధ గ్రామాల ప్రజలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# యాతవకిలబిసి బిడ్డకు అరుదైన అవార్డు

**ఢిల్లీలో సేవా రత్నం అవార్డు అందుకున్న బిఆర్ఎస్ యువ నాయకుడు పిల్లుట్ల రఘు**




**హుజూర్నగర్ సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పిల్లుట్ల రఘు గత ఐదు సంవత్సరాల నుండి నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో తన వంతు సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆ కార్యక్రమాలను గుర్తించి ఢిల్లీ యుహెచ్ఎసి సంస్థ వాళ్ళు ప్రత్యేకంగా పిలుట్ల రఘును ఘన సన్మానం చేసి అవార్డు అందుకున్నారు తన పుట్టిన నేల నుండి నా నివేజికవర్గ ప్రజల కుబడుగు బలహీన వర్గాలకు సేవ చేయడమే నా అదృష్టంగా భావిస్తున్నానని రానున్న రోజుల్లో మీరందరూ ఆశీర్వదిస్తే చట్టసభల్లో నా గలాన్ని వినిపించి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని మీ బిడ్డగా ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రివర్యులు గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి సహకారంతో పేద ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని వారు అన్నారు

# మందడి లలితమ్మ అంత్యక్రియలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు

- గజ్జె ఈదన్న యాదవ్,
- పసుపుల రంజిత్ కుమార్,
- మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య



**సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:**చిన్నంబావి మండల కేంద్రంలోని గడ్డ బస్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి చిదంబరెడ్డి మాతృమూర్తి మందడి లలితమ్మ అనారోగ్యంతో మంగళవారం చనిపోవడం జరిగింది. బుధవారం రోజు మందడి లలితమ్మ అంత్యక్రియలు బుధవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్, గజ్జె ఈదన్న యాదవ్, పసుపుల రంజిత్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ తగరం కురుమయ్య, హాజరై మందడి లలితమ్మ భౌతికకాయానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు చిదంబరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, మందడి లలితమ్మ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, బిజెపి పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, చిన్నంబావి మండల వివిధ గ్రామాల ప్రజలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో ఒకరికొకరు అండగా ఆపదలో ఆత్మీయంగా తోడుగా

**ఆర్థిక సహాయాన్ని అందజేసిన పాలమాకుల ఎస్ఎస్ఎస్సి క్లాస్‌మేట్స్**

**తన వంతు సహకరించిన అందించిన క్లాస్మేట్స్ 94 95 ఎస్ఎస్సి క్లాస్ బ్యాచ్**



**రాజేంద్రనగర్ నియోజకవర్గ కొత్తూరు ,ప్రతినిధి,సెప్టెంబర్ 30:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం వాల్మాకుల గ్రామం స్నేహం అంటే కేవలం కలిసి చదువుకోవడం సరదాగా గడపడం మాత్రమే కాదని జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన స్నేహబంధానికి నిదర్శనమని పాలమాకుల ఎస్ఎస్సి క్లాస్‌మేట్స్ చాటిచెప్పారు ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న తమ స్నేహబంధాన్ని మరోసారి చాటుతూ కష్ట సమయంలో ఉన్న క్లాస్‌మేట్ కుటుంబానికి తమ వంతు సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు

క్లాస్‌మేట్ సోదరి సమానురాలు కనకదుర్గను భర్త మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు క్లాస్‌మేట్స్ అందరి తరఫున తమ వంతుగా కొంత70,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు కష్టకాలంలో కుటుంబానికి తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు

**ఒక్కరి కష్టం అందరి కష్టం**

క్లాస్‌మేట్స్‌గా కలిసి చదువుకున్న రోజుల్లో ఏర్పడిన స్నేహబంధం కాలం గడిచినా మరింత బలపడాలని ఒకరి కష్టాన్ని మరొకరు అర్థం చేసుకుని అవసరమైన సమయంలో అండగా నిలవాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు ఆర్థిక సహాయం కంటే ఆపద సమయంలో పక్కన నిలబడి ధైర్యం చెప్పడం తమవాళ్లమనే భరోసా కల్పించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు,మనలో ఒకరికి కష్టం వస్తే అది ఒక్కరి కష్టం కాదు మనందరి కష్టం అనే భావనతో ముందుకు సాగాలని క్లాస్‌మేట్స్ మధ్య ఉన్న ఆత్మీయత అనుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు

సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు ఈ కార్యక్రమానికి తమ విలువైన సమయాన్ని కేటాయించి దూరప్రాంతాల నుంచి సైతం వచ్చి కుటుంబాన్ని పరామర్శించిన ప్రతి ఒక్కరికీ క్లాస్‌మేట్స్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు అలాగే తమకు సాధ్యమైనంత మేరకు ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు కష్ట సమయంలో తమతో కలిసి నిలిచిన ప్రతి స్నేహితుడి సహకారం మరువలేనిదని పేర్కొన్నారు భవిష్యత్తులోనూ క్లాస్‌మేట్స్‌లో ఎవరికైనా ఆపద ఎదురైతే అందరం ఒక్కటై అండగా నిలబడి అవసరమైన సహాయం అందించేందుకు ముందుంటామని తెలిపారు ఈ క్రమంలో చంద్రశేఖర్ రెడ్డి విజయ్ కుమార్ గౌడ్,రవీందర్, గౌడ్ పోచయ్య, ,రాజకుమార్,కృష్ణ,గాంధీ నందన్,రెడ్డి,రవిగౌడ్,శంకర్,కిషన్,విట్టల్,కృష్ణ,శంకర్ 94 95 బ్యాచ్ క్లాస్మేట్స్ తదితరులు పాల్గొన్నారు

# మెట్ట వరి సాగులో సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని, సెప్టెంబర్ 30 ( న్యూస్): మెట్ట వరి సాగులో సమగ్ర సస్యరక్షణ (ఐపీఎం) పద్ధతులను పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) ఐ. వాణిశ్రీ తెలిపారు. చింతకాని మండలం తిమ్మినేనిపాలెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ శాఖ, ఆత్మ (ఏటీఎంఏ) సౌజన్యంతో బుధవారం నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో భాగంగా తిరుమలాపురం గ్రామానికి చెందిన రైతు గోగుల నాగేశ్వరరావు వరి పొలాన్ని వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ వాణిశ్రీ మాట్లాడుతూ వరి పంటలో రసాయన పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అవలంబించాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా డ్రై అండ్ వెట్ (తడి--ఆరి) పద్ధతిలో వరి సాగు చేస్తే నీటి వినియోగాన్ని సుమారు 40 శాతం వరకు తగ్గించవచ్చని తెలిపారు. రైతులకు ఐపీఎం కిట్లను పంపిణీ చేసి, పంటలో సమస్యలను గుర్తించిన అనంతరం వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులు వినియోగించాలని సూచించారు.

తిరుమలాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ రైతు గోగుల నాగేశ్వరరావు సాంప్రదాయ నాటు పద్ధతిలో కూలీల ఖర్చు అధికంగా ఉండటంతో ట్రాక్టర్ సహాయంతో నేరుగా వరి విత్తనాలను వెదజల్లి సాగు చేపట్టారని తెలిపారు. పొలానికి బావి మోటార్ ద్వారా అవసరమైన మేరకు నీటిని అందిస్తూ తక్కువ నీటితో పంటను సాగు చేస్తున్నారని చెప్పారు. మొక్కలు దూరదూరంగా పెరగడం వల్ల గాలి, వెలుతురు సమృద్ధిగా అందడంతో ప్రతి దుబ్బుకు సుమారు 30 వరకు పిలకలు వచ్చి పంట బలంగా ఎదిగిందన్నారు. తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో ఎకరానికి సుమారు 36 నుంచి 40 బస్తాల వరకు దిగుబడి సాధించే అవకాశం ఉందని వివరించారు. పంటలో నత్రజని లోపం గుర్తించిన నేపథ్యంలో వ్యవసాయ అధికారులు రైతుకు తగిన సూచనలు అందించారు.

ఎఫ్‌టీసీ ఏడీఏ మిట్టపల్లి సతీష్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విత్తన శుద్ధి, నేల సారానికి అనుగుణంగా సమతుల్య ఎరువుల వినియోగం చేపట్టాలని సూచించారు. ఎఫ్‌టీసీ ఏఓ ఇంటూరి భాస్కర్ మాట్లాడుతూ వరి నాటిన 20 నుంచి 25 రోజులలోపు కలుపు నివారణ చర్యలు చేపట్టాలని, ఆకుముడత, కాండం తొలుచు పురుగు వంటి వాటిని తొలిదశలోనే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేపనూనె, ట్రైకోకార్డుల వంటి జీవ నియంత్రణ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎఫ్‌టీసీ ఏఓ అబ్బూరి సతీష్, చింతకాని ఎంఏఓ పి. సతీష్ మాట్లాడుతూ పొలంబడి సూచనలను పాటిస్తూ శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలని, పంట సమస్యలు ఎదురైతే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు.

కార్యక్రమంలో మధిర ఏడీఏ ఐ. వాణిశ్రీ, ఎఫ్‌టీసీ ఏడీఏ మిట్టపల్లి సతీష్, ఎఫ్‌టీసీ ఏఓలు ఇంటూరి భాస్కర్, అబ్బూరి సతీష్, చింతకాని ఎంఏఓ పి. సతీష్, ఏఈఓ కార్తీక్, ఇతర వ్యవసాయ శాఖ సిబ్బంది, తిరుమలాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, తిమ్మినేనిపాలెం సర్పంచ్ కొమ్ము ప్రభు, గోగుల నరసింహారావు, వార్డు సభ్యుడు దారెల్లి సురేష్, చింతల రామకృష్ణ, చాపలమడుగు వెంకటేశ్వర్లు, చాపలమడుగు నరేష్ తదితర రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**





**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 30**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని జిల్లేడు చౌదరిగూడ మండలం పెద్ద ఎలికిచెర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అండగా నిలిచారు. చిన్నగళ్ళ మరియమ్మ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఆవు మృతి చెందడంతో నష్టపోయిన బీఆర్ఎస్ కార్యకర్త దొరమోని శ్రీను కుటుంబాన్ని కూడా అంజయ్య యాదవ్ పరామర్శించారు. వారి పరిస్థితిని తెలుసుకుని ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, కష్టసమయంలో కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు భరోసాగా నిలవడమే తన బాధ్యత అని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు...

**పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు గారి స్వగృహం నందు కేటిదొడ్డి మండలం మైలగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 200 మంది పెద్ద ఎత్తున బాసు హనుమంతు నాయుడు గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.... ఈ సందర్భంగా వారికి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.....

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

నూతనంగా బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు బాసు హనుమంతు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మండిపడ్డారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని గ్రామాలలో ప్రతి గడపకు తెలియజేయాలని సూచించారు..

రాబోయే రోజుల్లో దీ=ా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు....బి

కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరినవారు:- పి.నాగేష్, కె. వీరేష్,జయన్న, ఎస్సీ.గోపాల్,జనార్ధన్,రాజు ,అన్వేష్,జయ బాబు,నల్ల స్వామి, సూరి,రంగన్న,రమేష్,కె.రవి, జంగిలప్ప,చిన్న బాబు,బొడ్డన్న,పరుష, పాండు, ఎల్.నరేష్,గోవర్ధన్,వీరేష్, సతీష్,చిన్నస్వామి,శివ,వరపతి, ఎల్. పరుష, నాగరాజు,నాగార్జున, పాగుంటప్ప,గురు,దేవేందర్, తిమ్మప్ప,మరియు నాయకులు,కార్యకర్తలు సుమారు 200 మంది పార్టీలోకి చేరారు....

ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మి కాంత్ రెడ్డి, అల్లాపాడు ప్రతాప్,చక్రీధర్ రెడ్డి, మోనేష్ మరోజు,వెంకటేష్ నాయుడు,డ్యామ్ శ్రీను,గోవిందు, మద్దిలేటి,శ్రీనివాసులు, ప్రహ్లాదు, వీరేష్,రాము, నరసింహులు, మోహన్, ప్రభాకర్, జగదీష్,తిమ్మప్ప,మహేష్,రాముడు, మల్లికార్జున్, మహేందర్, నరేష్,మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు శ్రీనిధి విద్యార్థి ఎంపిక



**మధిర సెప్టెంబర్ 30(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర శ్రీనిధి జూనియర్ కళాశాల విద్యార్థి ఎస్కే షరీఫ్ రాష్ట్రస్థాయి అండర్-19 వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. అక్టోబర్ 8, 9, 10 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్-19 వాలీబాల్ పోటీల్లో షరీఫ్ పాల్గొననున్నాడు.

కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న షరీఫ్ చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకొని, తన ప్రతిభతో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక కావడం పట్ల కళాశాల చైర్మన్ వై. అనిల్ కుమార్ నెహ్రూ, ప్రిన్సిపాల్ తాళ్లూరి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు షరీఫ్‌ను అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు కళాశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

## పౌర హక్కులపై ప్రజలకు అవగాహన అవసరం

కుల వివక్షకు తావులేకుండా సమానత్వంతో మెలగాలి: తహసీల్దార్ దినవల్లి కరుణశ్రీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, సెప్టెంబర్ 30:** చింతకాని మండలం సీతంపేట గ్రామంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు.

గ్రామ సర్పంచ్ ఆళ్ల నాగమణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దినవల్లి కరుణశ్రీ పాల్గొని ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కరుణశ్రీ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామంలోని పాఠశాలలు, దేవాలయాలు తదితర ప్రాంతాల్లో ప్రజలందరూ సమానమేనని, కుల, మత భేదాలకు తావులేకుండా ఐక్యతతో జీవించాలని కోరారు.గ్రామాల్లో కుల దూషణలు, వివక్ష లేదా ఇతర సామాజిక సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. పౌర హక్కులను కాపాడుకోవడంతో పాటు ఇతరుల హక్కులను కూడా గౌరవించాలని సూచించారు.వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వాటి ద్వారా అందుతున్న ప్రయోజనాలపై ప్రజలకు వివరించారు. పౌర హక్కులు, సామాజిక సమానత్వంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రమేష్, ఆర్ఐ ఏకవీర, శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇండియా' రగ్బీ పోటీలు: విజేతలు వెల్లడి,

కోచ్ గణేష్ రవికుమార్,



**సెప్టెంబర్ 30 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌లో బుధవారం నాడు నిర్వహించిన బాలికల 'ఖేలో ఇండియా (అస్మిత)' రగ్బీ పోటీలు అత్యంత ఉత్సాహంగా, హోరాహోరీగా సాగాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 16 జట్ల నుంచి సుమారు 200 మంది క్రీడాకారిణులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో అండర్-15 విభాగంలో స్పోర్ట్స్ స్కూల్ జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, టీజీఆర్ఎస్ (టిజిఆర్ఎస్) మెదక్ ద్వితీయ స్థానాన్ని, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నర్సాపూర్ తృతీయ స్థానాన్ని సాధించాయి. అలాగే అండర్-18 బాలికల విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (గర్ల్స్) జట్టు విజేతగా నిలిచి మొదటి స్థానాన్ని దక్కించుకోగా, టీజీఆర్ఎస్ (టి జిఆర్ఎస్) మెదక్ రన్నరప్‌గా రెండో స్థానాన్ని, టీజీటీడబ్ల్యూఆర్డీసీ (టిజిటి డబ్ల్యుఆర్ డి సి) మెదక్ మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాయని మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం గణేష్ రవికుమార్, ప్రధాన కార్యదర్శి మల్లేశ్వరి తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు తెలంగాణ రగ్బీ అసోసియేషన్ డెవలప్‌మెంట్ మేనేజర్ వారణాశి శేషుబాబు పర్యవేక్షకులుగా, రిఫరీలుగా శ్రీధర్ నాయక్, ఇస్లావత్ మధునాయక్, రితీష్, రాకేష్, ఉమారాణి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు (పీడీలు) శారద, ప్రవీణ్, రజిత, దిలీప్, నర్సింలు, సౌందర్య, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులారా.. మీ ఓటు హక్కును నమోదు చేసుకోండి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరింత ముందుకు సాగాలంటే విజ్ఞత కలిగిన గ్రాడ్యుయేట్స్ భాగస్వామ్యం ఎంతో అవసరం.

ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత ఉద్యోగాలు చేసే అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని వదులుకుని ప్రజా జీవితంలోకి వచ్చి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజా సేవకు అంకితమైన నాయకుడు భట్టి విక్రమార్క అలాంటి ప్రజా నాయకత్వానికి మరింత బలం చేకూర్చేందుకు జరగబోయే ఖమ్మం--వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని పట్టభద్రులైన ప్రతి ఒక్కరినీ ఒక గ్రాడ్యుయేట్‌గా మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని,ప్రజాస్వామ్యంలో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి అని విజ్ఞప్తి చేస్తున్నాను.అంబటి వెంకటేశ్వరరావుచైర్మన్,మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ

# చౌదరిగూడలో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

చౌదరిగూడలో మౌలిక వసతులు కల్పించాలి



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 30 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం చౌదరిగూడ మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే వారపు సంతకు వందలాది మంది ప్రజలు హాజరవుతున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడు రాము, ఉపాధ్యక్షుడు నర్సింలు డిమాండ్ చేశారు. ఈ మేరకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి పత్రం అందజేశారు.

మండల కేంద్రంలో ప్రతి గురువారం సంత నిర్వహించడం వల్ల పెద్ద సంఖ్యలో ప్రజలు, వ్యాపారులు, రైతులు ఇక్కడికి వస్తుంటారని, అయితే వారికి అవసరమైన కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ప్రజా మరుగుదొడ్లు, బస్టాండ్, గ్రంథాలయం, అదనంగా మరో మీ సేవా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రంపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీలైనంత త్వరగా ఆయా నిర్మాణాలను చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూల స్పందనపై పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు

## నాగులవంచ్రాజూజా లో ఘనంగా జనరల్ బాడీ సమావేశం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ, సెప్టెంబర్ 30: నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) జనరల్ బాడీ సమావేశం బుధవారం సంఘ కార్యాలయంలో అధ్యక్షులు శ్రీ నల్లమోతు శేషగిరిరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

ఈ సమావేశానికి మత్కేపల్లి ాావీజ చైర్మన్ శ్రీ అంబటి వెంకటేశ్వరరావు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సహకార సంఘానికి సంబంధించిన పలు అంశాలపై సభ్యులు, రైతులతో చర్చించారు. నాగులవంచ సహకార సంఘం పరిధిలో రైతు సోదరులను సమన్వయం చేసుకుంటూ 3 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్నను కొనుగోలు చేయడంలో పాలకవర్గం కృషిని మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు అభినందించారు. రైతులకు సహకార సంఘం ద్వారా అందుతున్న సేవలను మరింత విస్తరించి, వారి సమస్యలను పరిష్కరించేందుకు పాలకవర్గం కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జజూూ యాళ్లమూడి శ్రీనివసరావు,సంఘ పాలకవర్గ సభ్యులు ఆళ్ల శ్రీనివాసరావు, యల్లంపల్లి నాగేశ్వరరావు, సామినేని అప్పారావు, మద్దినేని పరిమళ, బోర్రా లక్ష్మీనారాయణ, నారపోగు వెంకటేశ్వర్లు, పర్సగాని లక్ష్మణ్, నాగులవంచ ఉపసర్పంచ్ అంబటి శరత్‌కుమార్, నాయకులు అలస్యం బసవయ్య, అలస్యం శ్రీనివాసరావు, నన్నక అప్పారావు, అంబాల వెంకన్న, సహకార సంఘ సభ్యులు ,సిబ్బంది కెన్నడీ, భార్గవ్,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని ఎస్ఐ నరేశ్ కి పాతర్లపాడు అఖిల పక్ష నాయకుల సత్కారం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలంలోని 26 గ్రామాల్లో వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసేందుకు ముందస్తు చర్యలు చేపట్టిన పోలీసు శాఖను సీపీఎం,సిపిఐ,తెరాస,బీఎస్పీ నాయకులు అభినందించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే డీజేల వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించిన చింతకాని ఎస్ఐ జి.నరేశ్ గారిని పాతర్లపాడు లో వివిధ పార్టీల నాయకులు, పెద్దలు,గ్రామ అధ్యక్షులు, శాలువాతో ఘనంగా సత్కరించారు. డీజేల మోతకు బ్రేక్ వేయడం వల్ల వృద్ధులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగలేదని, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేసిన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతుల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

చేగుర్ సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య



**షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 30 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం చేగుర్ కోపరేటివ్ బ్యాంక్ రైతుల సమస్యల పరిష్కారానికి సహకార సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య అన్నారు.నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు, వ్యవసాయ అభివృద్ధి, సహకార సంఘం సేవలు, ప్రభుత్వ పథకాలపై చర్చించారు. రైతుల సంక్షేమానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని పసుల బుచ్చయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలోచేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, బుగ్గోనీగూడ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య, వైస్ చైర్మన్ దుబ్బాల లక్ష్మయ్య, డైరెక్టర్లు అన్నారం నరసింహ గౌడ్,పబ్బే శ్రీశైలం,బుగ్గ శివశంకర్, గుండాల సాములయ్య, గుండాల జంగయ్య, బొద్ద రామకృష్ణ, జట్ట శంకరయ్య, చిర్ర నర్సమ్మ, గుండాల కుమార్, శంకరమ్మ, సింగిల్ విండో బ్యాంక్ సీఓ వెంకటయ్య, ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్, వార్డు సభ్యులు, సహకార సంఘం ప్రతినిధులు, అధికారులు, రైతులు, యువకులు సహకార సంఘం ప్రతినిధులు, అధికారులు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన షాంపూరి శ్రీనివాసరావును సత్కరించిన కర్నాటి రామారావు....

**మధిర సెప్టెంబర్ 30(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర రూరల్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న షాంపూరి శ్రీనివాసరావు గారు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా షాంపూరి శ్రీనివాసరావు కి అభినందనలు,శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువాతో సత్కరించిన కృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, గ్రామ సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ కొత్తపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన వార్డు నెంబర్స్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో గల ప్రైమరీ మరియు జిల్లాపరిషత్ హై స్కూల్ ను సందర్శించి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ అందిస్తుతున్న అల్పాహారం మరియు మధ్యాహ్న భోజనం భోజన పథకాల గురించి పిల్లలకు వివరించారు అదే విధంగా పిల్లలకి జరుగుతున్న విద్యావిధానం గురించి అడిగి తెలుసుకున్నారు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి కృషితో మధిర నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు.అదేవిధంగా తల్లిదండ్రుల సూచనమేరకు ప్రైమరీ స్కూల్ టీచర్ అనారోగ్య కారణం గా గత 20 రోజులు గా స్కూల్ కి రాకపోవడంతో ఎవశీ దృష్టికి చెప్పగా మరొక టీచర్ ను రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు..ఈ కార్యక్రమం లో వార్డ్ నెంబర్స్ శామాకూరి రామారావు, కాశిమాల కిరణ్ కుమార్, గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, ఉప అధ్యక్షులు దోకుపర్తి గోపాలరావు, మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

## మృతురాలి కుటుంబానికి మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు, మహమ్మద్ రఫీ ఆర్థిక సాయం



**సెప్టెంబర్ 30 (సీ కే న్యూస్ చేగుంట :**చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో మహిళ పాముకాటుతో మృతి చెందిన ఘటన, వివరాల ప్రకారం, వడ్డే దేశెట్టి లక్ష్మి కుటుంబాన్ని చేగుంట,మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి అంత్యక్రియల నిమిత్తం కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఉప సర్పంచ్ రఫీకి కుటుంబ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ గౌడ్, సభ్యులు నాగరాజ్, నవీన్, నర్సింలు, నవీన్, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో 'బహుజన వర్కర్స్ యూనియన్' ఎన్నికల మేనిఫెస్టో పోస్టర్ ఆవిష్కరణ.!

- ఆర్టీసీ కార్మిక లోకానికి తీన్మార్ మల్లన్న కొండంత అండ.!
- ఆర్టీసీ కార్మికుల కోసం తీన్మార్ మల్లన్న సంచలన నిర్ణయం.. ఆరు నెలల్లో విలీనం కాకుంటే సంఘం రద్దు.!
- ఆర్టీసీ కార్మికుల బాధలు ఖతం చేస్తాం.. ఒక్క అవకాశం ఇవ్వండి: టీఆర్పీ నేతల పిలుపు...



**సి కె న్యూస్ ప్రతినిది:**జనగామ జిల్లా: తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, బహుజన వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు..
జనగామ జిల్లా ఆర్టీసీ బస్టాండ్ కేంద్రంలో బహుజన వర్కర్స్ యూనియన్" ఎన్నికల మేనిఫెస్టో పోస్టర్‌ను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ సిహెచ్ సంపత్ ముదిరాజ్. స్టేట్ ప్రెసిడెంట్ మొహమ్మద్ సాజిద్. టీఆర్పీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మాచర్ల బిక్షపతి , టీఆర్పీ జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం ముదిరాజ్ హాజరై మేనిఫెస్టో పోస్టర్‌ను విడుదల చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..
బహుజన శ్రమజీవుల, కార్మికుల హక్కుల రక్షణ కోసం మరియు శ్రమదోపిడీకి వ్యతిరేకంగా జరిగే ఈ ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి, అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.
తీన్మార్ మల్లన్న ఆశయాల సాధన కోసం, బహుజనుల శ్రమశక్తికి చట్టసభల్లో సరైన స్థానం దక్కేలా పోరాడే అభ్యర్థులను ఆదరించాలి.
తీన్మార్ మల్లన్న ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ఈ ఎన్నికల ప్రచారాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టారు.
తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆర్టీసీ అనుబంధ బహుజన్ వర్కర్ యూనియన్ తరపున ఆయన కార్మికులకు ఒకటే భరోసా ఇస్తున్నారు.
ఆర్టీసీ ఎన్నికల్లో గెలిచిన 6 నెలల్లోగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయించకపోతే నా సంఘాన్ని రద్దు చేస్తా' అని మల్లన్న సవాల్‌తో కూడిన కార్యక్రమంలో మీ అందరి బాగు కోసం, మీ హక్కుల కోసం నిరంతరం కష్టపడుతున్న తీన్మార్ మల్లన్న కి, బహుజన వర్కర్స్ యూనియన్‌కు ఈ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ బాధలన్నీ ఖతం చేస్తాం అని వారు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ రవి కిరణ్.ఎన్ ధర్మారావు,సత్యనారాయణ. కుషాయిగూడ బస్ డిపో సెక్రెటరీ ఎం దుర్గేష్ గౌడ్.స్టేట్ ట్రెజరర్ కుమార్ కురుమ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ అఫ్సర్ ,రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ అమ్జద్ పాషా, జిల్లా మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హారీఫ్,టౌన్ మైనారిటీ యూత్ ప్రెసిడెంట్: అబ్దుల్ రహీమ్,ఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ పానుగంటి నరసింగరావు,జిల్లా యూత్ ప్రెసిడెంట్ యామంకి విజయ్, మల్లేష్ మరియు ఆర్టీసీ కార్మికుల తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పర్వతం వెంకటరమణ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం.





**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 30.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మినీ ఫంక్షన్ హాల్‌లో పర్వతం వెంకటరమణ సిహెచ్ఓ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
మెడికల్ ఆఫీసర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు, వైద్యులు, ఆశా కార్యకర్తలు, వివిధ విభాగాల సిబ్బంది హాజరయ్యారు.పర్వతం వెంకటరమణ 1996లో గరిడేపల్లి సెంటర్‌లో పిహెచ్ఓగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు.31 సంవత్సరాల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య ఆరోగ్య శాఖలో సేవలందించిన ఆయన 2026లో నల్లగొండ జిల్లా నాంపల్లి పీహెచ్‌సీ పరిధిలోని హెల్త్ సెంటర్‌లో సీహెచ్ఓగా పదవీ విరమణ చేశారు.
ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, సహచర ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సన్మానించారు.
పర్వతం శరత్ చంద్ర, చందన, శ్రీకర్, భావనతో పాటు కుటుంబ సభ్యులు కార్యక్రమానికి హాజరయ్యారు.పదవీ విరమణ సందర్భంగా పర్వతం వెంకటరమణను శాలువాతో సత్కరించి, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ 31 సంవత్సరాల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు.
ప్రతి ఉద్యోగి నిబద్ధతతో, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తే ప్రజల అభిమానం పొందడంతో పాటు ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని సూచించారు.
పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై తనను అభినందించిన అధికారులు, వైద్యులు, ఆశా కార్యకర్తలు, బంధుమిత్రులు, స్నేహితులు, అభిమానులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇండియా' రగ్బీ పోటీలు: విజేతలు వెల్లడి,

కోచ్ గణేష్ రవికుమార్,





**సెప్టెంబర్ 30 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌లో బుధవారం నాడు నిర్వహించిన బాలికల 'ఖేలో ఇండియా (అస్మిత)' రగ్బీ పోటీలు అత్యంత ఉత్సాహంగా, హోరాహోరీగా సాగాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 16 జట్ల నుంచి సుమారు 200 మంది క్రీడాకారిణులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో అండర్-15 విభాగంలో స్పోర్ట్స్ స్కూల్ జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, టీజీఆర్ఎస్ (టిజిఆర్ఎస్) మెదక్ ద్వితీయ స్థానాన్ని, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నర్సాపూర్ తృతీయ స్థానాన్ని సాధించాయి. అలాగే అండర్-18 బాలికల విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (గర్ల్స్) జట్టు విజేతగా నిలిచి మొదటి స్థానాన్ని దక్కించుకోగా, టీజీఆర్ఎస్ (టి జిఆర్ఎస్) మెదక్ రన్నరప్‌గా రెండో స్థానాన్ని, టీజీటీడబ్ల్యూఆర్‌డీసీ (టిజిటి డబ్ల్యుఆర్ డి సి) మెదక్ మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాయని మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం గణేష్ రవికుమార్, ప్రధాన కార్యదర్శి మల్లేశ్వరి తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు తెలంగాణ రగ్బీ అసోసియేషన్ డెవలప్‌మెంట్ మేనేజర్ వారణాశి శేషుబాబు పర్యవేక్షకులుగా, రిఫరీలుగా శ్రీధర్ నాయక్, ఇస్లావత్ మధునాయక్, రితీష్, రాకేష్, ఉమారాణి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు (పీడీలు) శారద, ప్రవీణ్, రజిత, దిలీప్, నర్సింలు, సౌందర్య, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల వయోవృద్ధులకు అన్నదానం మరియు దుప్పట్లు అందజేత

కీ!!శే రావిరాల ధనలక్ష్మి, వి ఆర్ ఓ కీ!!శే రావిరాల శ్రీనివాసరావు జ్ఞాపకార్థం



**మధిర సెప్టెంబర్ 30(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన కీ!!శే రావిరాల ధనలక్ష్మి మరియు ఐతీశీ కీ!!శే రావిరాల శ్రీనివాస రావు జ్ఞాపకార్థం మనమడు, మేనల్లుడు చెరుకు నాగమురళికృష్ణ ఆధ్వర్యంలో ఆదరణ ఫాండేషన్ నందు దివ్యాంగుల వయోవృద్ధులకు ఈ రోజు అన్నదానం మరియు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో శ్రీనివాస రావు అక్కలు, కుమార్తెలు, అల్లుళ్ల మనుమరాళ్ళు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్

**బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆగ్రహం**



**నల్గొండ జిల్లా సీకే న్యూస్ :**తెలంగాణలో త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల ఎంపికపై బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారుమహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సామ రామ్మోహన్ రెడ్డి, నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించడం బీసీలను అవమాన పరచడమేనని ఈ రెండు పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఒక్క బీసీ కూడా మీకు కనపడలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లింగంగౌడ్ ప్రశ్నించారు.సగానికి పైగా పట్టభద్రుల ఓటర్లు బీసీలకు చెందినవారే కానీ అభ్యర్థుల ఎంపికలో మాత్రం బీసీలకు అవకాశం ఎందుకు ఇవ్వలేదు?" అని ఆయన ప్రశ్నించారు.
సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని చెప్పే కాంగ్రెస్ పార్టీ, రెండు కీలకమైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక్క బీసీ అభ్యర్థికి కూడా అవకాశం ఇవ్వకపోవడం విచారకరమన్నారు.రెండు ఎమ్మెల్సీ స్థానాలనూ ఒకే సామాజిక వర్గానికి కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఏ సామాజిక న్యాయాన్ని పాటిస్తోందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా టికెట్ల కేటాయింపులో,నామినేటెడ్ పదవుల్లో, చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, ప్రకటించిన అభ్యర్థులను పున: పరిశీలించి బీసీలకు అవకాశం కల్పించాలని జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు.

# గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యం



**జల జీవన్ మిషన్ 'జల మహోత్సవం' లో సర్పంచ్ పుట్టల సందీప్**

**నల్గొండ జిల్లా సీకే న్యూస్ :**వేములపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జలజీవన్ మిషన్ 'జల మహోత్సవం' వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి సంబంధించిన గ్రామ సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ బుధవారం జల మహోత్సవాన్ని ప్రారంభించారు ముఖ్య లక్ష్యం గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సర్పంచ్ తెలిపారు అవగాహన కార్యక్రమం ద్వారా తాగునీటి ప్రాముఖ్యత, నీటి సంరక్షణ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే నీటిని వృథా చేయవద్దని పిలుపునిచ్చారు.పాల్గొన్న అధికారులు, ప్రతినిధులు: ఈ వేడుకల్లో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గంగా భవాని, ఉప సర్పంచ్ గుండెబోయిన మల్లయ్య, వార్డ్ మెంబర్లు, మాతంగి సుధీర్, నవీద్, మాలికాంటి నవీన రమేష్, బొంగర్ల సుకన్య, వినోద్, కార్యదర్శి పాజూరి శ్రీకాంత్, మాల సోమిరెడ్డి, జాన్ సన్నీ, పగిళ్ల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు గాయస్,పాషా,సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ నియోజకవర్గం ఎస్సీ సెల్‌కో-బ్లాక్ అధ్యక్షుడిగా మాట్ల క్రాంతి కుమార్ నియామకం

**అణగారిన వర్గాల హక్కులు,సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తా: మాట్ల క్రాంతి కుమార్**



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** : మేడ్చల్ నియోజకవర్గం ఎస్సీ సెల్‌కో-బ్లాక్ అధ్యక్షుడిగా మాట్ల క్రాంతి కుమార్ నియమితులయ్యారు.తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానం, రాష్ట్ర నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా మాట్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,
టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్రా వైస్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్.
జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే తన నియామకానికి సహకరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు,అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు.ఎస్సీ సెల్‌కో-బ్లాక్ అధ్యక్షుడిగా తన నియామకం ఒక పదవి మాత్రమే కాదని,గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని మాట్ల క్రాంతి కుమార్ పేర్కొన్నారు.అణగారిన వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.పార్టీ నాయకులు,కార్యకర్తల సమన్వయంతో ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఆన్లైన్ మోసాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి,

- సైబర్ నేరాలపై, డ్రగ్స్‌పై అవగాహన,
- బాల్య వివాహాలు చట్టనిత్య నేరం,
- ఎస్సై 2 బిక్య నాయక్,



**సెప్టెంబర్ 30 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు, విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు, చెడు వ్యసనాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని చేగుంట ఎస్సై-2 బిఖ్యా నాయక్ సూచించారు. మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మేలుకొలుపు' పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.
?ఈ సందర్భంగా కళాజాత బృందం పాటలు, నాటికల ద్వారా విద్యార్థులకు మాదకద్రవ్యాల (డ్రగ్స్) దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధం, బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై మాట్లాడారు.. ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా తెలియని లింకులు క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, 18 ఏళ్లలోపు బాలికలకు పెళ్లిళ్లు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్, వార్డు సభ్యులు మఠం నాగరాజ్, నీల నర్సింలు, ఎగ్గడి నవీన్, చాకలి నవీన్, ఉపాధ్యాయ బృందం వెంకటేష్, పరంధామయ్య, మహేందర్, బాల్ నర్స్, నరేష్, జ్యోతి, గీత, ప్రియాంక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడి.. బాలనగర్‌లో భయాందోళన



**వనపర్తి । 4వ వార్డు. సి కె న్యూస్ వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**వనపర్తి మున్సిపాలిటీ 4వ వార్డు బాలనగర్ కాలనీలో వీధి కుక్కల సమస్యపై స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. తాజాగా రెండేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడి చేయడంతో ముఖంపై గాయాలయ్యాయి.
చిన్నారికి గాయాలైన ఘటనతో తల్లిదండ్రులు, కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. కాలనీలో కుక్కల బెడదను నియంత్రించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలు, చిన్నారులు బయటకు వెళ్లే సమయంలో భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మధిరలోభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ా×= సమగ్ర సర్వే రెండో జాబితా ప్రత్యేక కార్యక్రమం



**మధిర సెప్టెంబర్ 30 (సికె న్యూస్)ప్రతినిధి.**
ఈరోజు మధిరలో భారతీయ జనతా పార్టీ మధిర ా×= అసెంబ్లీ కన్వీనర్ రామ్ శెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మధిర అసెంబ్లీ లో ఉన్న బి ఎల్ ఏ 2 లకు ఫామ్,6,7,8 ఫామ్ లో ఎలా సమర్పించాలో అనే విషయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ా×= జిల్లా ఇన్చార్జ్ వీణ సేవక్ పాల్గొన్నారు ఫామ్ 6 ద్వారా 18 సంవత్సరాలు నిండిన వారిని కొత్త ఓటర్లను నమోదు చేయించిపార్టీ నాయకులను కోరడం జరిగింది .
ఈ కార్యక్రమంలో మధిర టౌన్ అధ్యక్షుడు శివరాజు సుమంత్ ా×= జిల్లా కన్వీనర్ శ్యామ్ రాథోడ్, రాష్ట్ర నాయకులు, శ్రీహరి, జిల్లా కార్యదర్శి, కుంచం కృష్ణారావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మంద సరస్వతి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పాపట్ల రమేష్ జిల్లా నాయకులు, మందడపు సుబ్బారావు, చిలువేరు సాంబశివరావ, పుప్పాల చంద్రమౌళి, మక్కపాటి శీను ,మండల నాయకులు,బియ్యవరపు రామకృష్ణ, వెంకట్రావు, కలసాని రాంబాబు, ఇమ్మడి సత్యనారాయణ, చక్రవర్తిల వరదరాజన్, బొడ్డు మాధవ, ఆలేటి మేరీ బొడ్డు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.జి.ఎఫ్. క్రీడా పోటీలలో జిల్లాకు ఎంపికైన అయిన భరత్ స్కూలు విద్యార్థులు



**మధిర సెప్టెంబర్ 30 (సికె న్యూస్)ప్రతినిధి.**మధిర ఎస్ జి ఎఫ్ క్రీడలు మండల స్థాయి నుండి జిల్లాకి ఎంపికైన భరత్ స్కూల్ విద్యార్థులు లిసీనియర్స్ కబడ్డీ విభాగంలోలియు కీర్తన, మీ కష్టనాయక్, ఎస్ కే అరబ్బజ్ జూనియర్ విభాగం లో జే లేఖన, బి రిత్విక్, ఏ తపస్వి విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన భరత్ స్కూల్ కరస్పాండెంట్ శీలం వెంకట రెడ్డి మీ విజయం మన పాఠశాలకు గర్వకారణం.
ఇలాగే మరెన్నో విజయాలను సొంతం చేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.
ఈ కార్యక్రమంలో భరత్ స్కూల్ ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,టి. ఉమ ఐఐటీ డీన్ కటికల రవీందర్ రెడ్డి,ఇంచార్జెస్
స్రవంతి మేడం, ప్రియాంక మేడం ఫిజికల్ డైరెక్టర్ నీలిమా మేడం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థి విద్యార్థులను అభినందించారు

## ప్రోటోకాల్ నాయకులను గుర్తించి గుర్తింపు కార్డులు అందజేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం.... కర్నాటి రామారావు

ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లుబట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు...




**మధిర సెప్టెంబర్ 30(సికె న్యూస్)ప్రతినిధి.**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కానుంచి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రతి ఒక్క ప్రోటోకాల్ నాయకులు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ప్రోటోకాల్ నాయకులకు తెంపు కార్డులు అందజేసినందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోటోకాల్ నాయకులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు అందజేయడం ఏ పార్టీలో ఇప్పటివరకు జరగలేదని ఇలా గుర్తించడం సంతోషంగా ఉంది. జిల్లాలో ఏ కార్యక్రమం జరిగిన ప్రోటోకాల్ నాయకులు గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించి పార్టీ ఇచ్చిన గుర్తింపును గౌరవించాలి. ఇటువంటి గుర్తింపు కార్డులు అందజేయడం పార్టీకి కొత్త నాయకత్వం రావడంలో యువత ఆసక్తి చూపుతారు.
ముఖ్యంగా.... ముఖ్య కార్యక్రమాలు జరిగినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం నాయకుల పేర్లు పత్రిక ప్రతినిధులు ప్రచురించగలరు.

# అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

- పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- అతిథులుగా హాజరైన కాంగ్రెస్ నాయకురాలు కుంజ కుసుమాంజలి, సర్పంచ్ ఈసం పుష్ప



**మహబూబాబాద్/కొత్తగూడ:**
కొత్తగూడ మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవం అత్యంత కోలాహలంగా, పండగ వాతావరణంలో జరిగింది. గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు ఈసాల జ్యోతి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య, స్థానిక సర్పంచ్ ఈసం పుష్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశం చేయించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రతి అర్హుడికీ సొంతిల్లు అందించడమే లక్ష్యం**

ఈ సందర్భంగా కుంజ కుసుమాంజలి సూర్య మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పేదల సొంతింటి కలను నెరవేరుస్తోందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ములుగు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత మంత్రి సీతక్క సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తవుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

**పేదలకు కొండంత అండ**

సర్పంచ్ ఈసం పుష్ప మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కొండంత అండగా నిలుస్తోందన్నారు. ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న పేదల జీవితాల్లో ఈ పథకం కొత్త వెలుగులు నింపుతోందని హర్షం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ రూపుసింగ్, మాజీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, యూత్ అధ్యక్షుడు చొప్పరి కుమార్, ఓబీసీ అధ్యక్షుడు నోముల ప్రశాంత్, యాదగిరి కిరణ్, నాలి బాలకృష్ణ, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామీణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ వాడకంపై అవగాహన కార్యక్రమం

**మధిర సెప్టెంబర్ 30 (సికె న్యూస్)ప్రతినిధి.**మధిర ప్రతి ఒక్క కుటుంబం సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసే అవగాహన కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ మరియు రెడ్ కో సంస్థ సంయుక్తంగా అక్టోబర్ 1 నుండి 3 తేదీ వరకు మూడు రోజులపాటు మధిర విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు.లి పీఎం సూర్య ఘర్ మఫ్త్ బిజిలి యోజన పథకం కింద ఈ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే ప్రతి ఒక్క విద్యుత్ కనెక్షన్ పై 78,000 వేల రూపాయలను సబ్సిడీ క్రింద అందజేయనున్నారు. అంతేకాకుండా సోలార్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును విద్యుత్ కంపెనీలు కొనుగోలు చేసి తద్వారా వినియోగదారులకు లబ్ధి చేకూరే విధంగా ఈ పథకం ఉన్నదని తెలియజేయనున్నారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ, రెడ్కో సంస్థ మరియు నేషనల్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఆసక్తి కలిగిన వారికి తక్షణమే అక్కడికక్కడే రిజిస్ట్రేషన్ చేయనున్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత వినియోగదారుని ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ ఫోటో, కరెంట్ బిల్లు, బ్యాంక్ పాస్ బుక్ తీసుకొని రాగలరు. కావున మధిర డివిజన్ పరిధిలోని మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాలలోని ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు ఈ సౌకర్యాన్ని పొందగలరని మధిర విద్యుత్ శాఖ డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు తెలిపారు.



# భూసేకరణలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి






- భూ నిర్వాసితుల ఆందోళన
- నిర్వాసితులకు అండగా వైసిపి సిపిఎం
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయింపు
- భారీగా మోహరించిన పోలీసు బలగాలు

**నక్కపల్లి, (సికె న్యూస్) సెప్టెంబర్ 30:**ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ లో భూములు ఇళ్లు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయాలని నిర్వాసితులు ఆందోళన చేపట్టారు. నక్కపల్లి మండలం లో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ నిర్వాసితులు పెండింగ్ ప్యాకేజీ ఇవ్వాలని, వివాహమైన ఆడపిల్లలకు ప్యాకేజీ చెల్లించాలని,ఆర్ కార్డులు ఇచ్చి ,ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులలో నిర్వాసితులకు మొదటి ప్రాధాన్యతగా పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉదయం ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ పనులు జరుగుతున్న మెయిన్ గేటు దగ్గర లో ఉన్న పాటిమీద కాంద్రకోట నూకాలమ్మ తల్లి గుడి ఆవరణలో ఆందోళనకు దిగారు. తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ ఆందోళన చేస్తున్న నిర్వాసితుల వద్ద భారీ ఎత్తున పోలీసు బలగాలు మోహరించాయి. నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి ఆందోళన చేస్తున్న నిర్వాసితులు, నాయకులతో చర్చలు జరిపి నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం, అడ్డురోడ్డు ఆర్డీవో కార్యాలయం లోఅధికారులతో చర్చలు జరిపేందుకు నిర్వాసితులను ఒప్పించారు. దీంతో అక్కడ ఆందోళన చేస్తున్న వారిని నక్కపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద కు తీసుకురావడం జరిగింది. ఈసందర్భంగా నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ బారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. ఈ సందర్భంగా అడ్డు రోడ్డు ఆర్డీవో తహశీల్దార్ కార్యాలయం లో చర్చలకు రమ్మని పిలిచారు. తహశీల్దార్ కార్యాలయం లో నిర్వాసితులు అందరికీ స్థలం సరిపోదని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చర్చలకు ఏర్పాటు చేయాలని వీసం రామకృష్ణ, సిపిఎం అప్పలరాజు కోరగా దీనికి ఆర్డీవో అంగీకరించలేదు. ఈ దశలో నిర్వాసితులు జాతీయ రహదారి పై రాస్తారోకో చేయడానికి వెళ్తుండగా పోలీసు అడ్డుకున్నారు. ఆందోళనకారులకు పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దానికి నిర్వాసితులు నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్డీవో రామలక్ష్మి వచ్చి ఈ సమస్య ను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి పదిరోజుల్లో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం తో నిర్వాసితులు, ప్రతినిదులతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి నిర్వాసితులు సమస్యలు పై చర్చించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. నిర్వాసితుల సమస్యలు ఆర్డీవో కి వైయస్ ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు వివరించారు, రెవెన్యూ పరంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తామని ఆర్డీవో హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీసం నానాజీ,తళ్ళ భార్గవ్,సూరకాసుల గోవిందరావు,గంటా తిరుపతిరావు,రావి చిన్ని, గొర్ల గోవిందరావు, రోహిణి రాణి, దుర్గ, చిన్న తదితరులు పాల్గొన్నారు.
నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి, అడ్డరోడ్ సి ఐ రామకృష్ణ, పాయకరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు, నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ నక్కపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సన్నిబాబు పెద్ద ఎత్తున పోలీసు బలగాలు పాల్గొన్నారు.



# గొట్లూరు ఎస్సీ కాలనీ హద్దులపై విచారణ

**భూ రికార్డులు పరిశీలించి హద్దులు నిర్ధారిస్తాం: ఆర్డీఓ, తహసీల్దార్ హామీ**

**ధర్మవరం రూరల్, (సికె న్యూస్)**ధర్మవరం రూరల్ మండలం గొట్లూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ స్థలానికి సంబంధించిన వివాదంపై ధర్మవరం ఆర్డీఓ బుధవారం విచారణ చేపట్టారు. భూ రికార్డులను పరిశీలించి,స్థల హద్దులను సర్వే ద్వారా నిర్ధారిస్తామని ఆర్డీఓ,తహసీల్దార్ హామీ ఇచ్చారు.
గొట్లూరు గ్రామంలో 1983 సంవత్సరం నుంచి సర్వే నంబర్ 488/3లో 0.88 సెంట్లకు సంబంధించిన ఎస్సీ కాలనీ స్థలం ఉన్నట్లు కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ స్థలంలో మాల సామాజిక వర్గానికి చెందిన 21 కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. అయితే సర్వే నంబర్ 488/2లోని కొందరు వ్యక్తులు ఎస్సీ కాలనీకి సంబంధించిన స్థలంలో ఆక్రమణలకు పాల్పడి నిర్మాణాలు చేపట్టారని వారు ఆరోపించారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని 21 కుటుంబాల సభ్యులు తెలిపారు. దీంతో వారు ధర్మవరం ఆర్డీఓను కలిసి తమ సమస్యను వివరించారు. స్పందించిన ఆర్డీఓ ఇరువర్గాలను బుధవారం విచారణకు పిలిపించారు. విచారణ సందర్భంగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో కొంతసేపు పరిస్థితి రసాభాసగా మారింది.